వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 26 ఏప్రిల్ 2023

## ఆరాధన ఉత్సవాలను విజయవంతం చేయండి

### - ఆర్డీవో వెంకట రమణ



బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన మహోత్సవాలను అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమిష్ఠి కృషితో విజయవంతం చేయాలని ఆర్డీవో వెంకట రమణ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆర్డీవో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకట రమణ మాట్లాడుతూ ఆరాధన ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు మంచినీటి సదుపాయం, ప్రత్యేక క్యూ లైన్, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు ఏర్పాటు చేయాలని, ముందస్తు జాగ్రత్తగా అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలు ఏర్పాటుచేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని వివిధ శాఖల అధికారులతో ఆయన చర్చించడం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీపి వీరనారాయణ రెడ్డి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శంకర్ బాలాజీ, తహసీల్దారు ఈశ్వరయ్య, సీఐ నరేంద్రా రెడ్డి, ఎంపీడివో వెంగమునిరెడ్డి, మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి, ఎస్ఐ విద్యా సాగర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ భూములను లేఅవుట్ చేసేందుకు అనుమతి తప్పనిసరి

### సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్



బ్రాహ్మణపల్లె సమీపంలో లేఅవుట్‌లకు సంబంధించి మ్యాప్‌ను చూసి మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, పక్కనే తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డి

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త వ్యవసాయ భూములను వ్యవసాయేతర పనులకు వినియోగం చేయాలంటే అనుమతి తీసుకోవాలని రాజంపేట సబ్‌కలెక్టర్ ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్ స్పష్టం చేశారు. వ్యవసాయ భూములను లేఅవుట్ చేసేందుకు అనుమతి తీసుకొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగళవారం సబ్‌కలెక్టర్ రాజంపేట మండలంలోని మన్నూరు, గుండ్లూరు, కూచివారిపల్లె, బ్రాహ్మణపల్లె పంచాయతిల్లో లేఅవుట్‌లను పరిశీలించారు. ప్రభుత్వానికి ఆదాయం రాకుండా వ్యాపారం చేస్తూ పోతే ఎలా ఉపేక్షిస్తారని అధికారులను ప్రశ్నించారు. కన్వర్షన్ తప్పనిసరిగా తీసుకొనేలా చూడాలని ఆదేశించారు. కన్వర్షన్‌కు ప్రభుత్వానికి చెల్లించేలా వెంటనే సంబంధిత లేఅవుట్ యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కన్వర్షన్‌కు సంబంధించి వాటిని కూడా క్లియర్ చేయాలని ఆదేశించారు. ఆలస్యం చేసినవాటికి 5 శాతం పెనాల్టి తీసుకోవాలని సూచించారు. సబ్‌కలెక్టర్ వెంట తహశిల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డి, ఆర్ఐ రాజేష్, సిసి కిరణ్, విఆర్ఒలు తదితరులు ఉన్నారు.

# ఊరిలో ఎంపీ అవినాష్.. ఊరి బయట సీబీఐ

### - దస్తగిరి భద్రతపై ఆరా తీసిన సీబీఐ - ఎంపీ మినహా పలువురిని అరెస్టు చేసే అవకాశం



ప్రజలతో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త : మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో గత కొన్ని రోజులుగా పులివెందులలో మకాం వేసిన సీబీఐ అధికారులు మంగళవారం కూడా పులివెందుల పట్టణంలో పలు ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యంగా పులివెందుల ప్రాంతానికి ఎవరెవరు వస్తున్నారు, ఎవరెవరు ఎక్కడున్నారు అన్న సమాచారంపై నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. హత్యాకేసులో పలువురిని అనుమానితులుగా సీబీఐ అధికారులు చేసిన విచారణలో గుర్తించినట్లు వారి కదలికలపైన నిఘా పెట్టి ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో అనుమానితులుగా వివేకా ఇచ్చిన పేర్ల ప్రకారం కూడా సీబీఐ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఎంపీ అవినాష్ మినహా మిగిలిన అనుమానితుల జాబితాలో ఉన్న వారిని అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముందు అనుమానితులందరినీ అరెస్టు చేసి ఆ తరువాతనే చివరగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని అరెస్టు చేసే దిశగా సీబీఐ అధికారులు యోచిస్తున్నట్లు సమాచారం. సీబీఐ అధికారులు కడప రోడ్డులోని చందమామ డాబా సమీపంలో చాలా సమయం వరకు నిఘా పెట్టారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి హైదరాబాదు నుండి పులివెందులకు చేరుకున్నారన్న విషయం తెలుసుకున్న వైకాపా కార్యకర్తలు పెద్దఎత్తున ఎంపీ స్వగృహం వద్దకు వచ్చి ఎదురుచూశారు. మధ్యాహ్నం పైగా ఇంటికి చేరుకున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అందరినీ క్యాంప్ కార్యాలయం వద్దకు వెళ్లంటి అక్కడ ప్రజాదర్బార్ నిర్వహిస్నట్లు తెలుపడంతో ప్రజలంతా అక్కడికి చేరుకున్నారు. అలాగే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నారన్న విషయం తెలుసుకున్న చుట్టుపక్కల మండల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున క్యాంపు కార్యాలయం చేరుకున్నారు. మధ్యాహ్నం 3.00గంటల నుండి ప్రారంభమైన ప్రజాదర్బార్ రాత్రి 9.00గంటలకు పైగా నిర్వహించారు. ఇలా ఎంపీ అవినాష్‌రెడ్డి కార్యకర్తలు, ప్రజలతో బిజీబిజీగా గడిపారు. దీంతో ఊరిలో ఎంపీ.. ఊరి బయట సీబీఐ అధికారులు ఉన్నట్లు అయింది. దీంతో పులివెందులలో ఏ నిమిషయానికి ఏం జరుగుతుందోనని ప్రజల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది.

**- దస్తగిరి భద్రతపై ఆరా తీసిన సీబీఐ :**

వివేకా హత్యకేసులో అప్రూవర్‌గా మారిన ప్రధాన నిందితుడు దస్తగిరి ఇంటికి సీబీఐ అధికారులు మంగళవారం చేరుకుని భద్రతపై ఆరా తీశారు. ఈ మధ్యకాలంలో ఈ కేసుకు సంబంధించిన కీలకమైన ఇంటర్వ్యూలు, పత్రికల్లో దస్తగిరి ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో ఎవరినుంచైనా బెదిరింపులు వచ్చాయా అని దస్తగిరిని, ఆయన కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఎవరినుంచైనా బెదిరింపులు వచ్చినా భద్రత విషయంలో అనుమానం కలిగినా వెంటనే తమ దృష్టికి తేవాలని, తగిన భద్రతను కల్పించేలా చేస్తామని సీబీఐ అధికారులు భరోసా ఇచ్చినట్లు తెలిసింది.

### దేశంలో ఎక్కడా లేనివిధంగా

## మన రాష్ట్రంలో జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలు

### జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలకు సెంట్రింగ్ యూనిట్లు మంజూరు చేయాలి

### పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి - కలెక్టర్ గిరీష పిఎస్.



రాయచోటి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ ఇల్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్త య్యేందుకు మండలానికి రెండు చొప్పున సెంట్రింగ్ యూనిట్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సెంట్రింగ్ యూనిట్ల మంజూరుపై బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మండలానికి రెండు చొప్పున సెంట్రింగ్ యూనిట్లు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులు సెంట్రింగ్ మెటీరియల్‌కు ఎక్కువ డబ్బులు కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. సెంట్రింగ్ యూనిట్లు మంజూరు చేయడం వల్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇల్లు నిర్మించుకునే అవకాశం ఉంటుందని జిల్లాలోని బ్యాంకు మేనేజర్లు ఈ విషయాన్ని సీరియస్గా తీసుకొని సెంట్రింగ్ యూనిట్లు తప్పకుండా మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 16 సెంట్రింగ్ యూనిట్లు మాత్రమే మంజూరు చేయడం జరిగిందని మిగిలిన 44 యూనిట్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. ఎంతో మంది పేదలు సొంతిల్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచుకొని ఇళ్ల నిర్మాణాలకు సహకరించాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతోందని పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఇళ్ల నిర్మాణాలలో హౌసింగ్ రిలేటెడ్ అధికారులు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. జిల్లాలో ప్రతి పేదవారికి మంజూరైన ఇల్లు పూర్తిచేసి అన్నమయ్య జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ పి.వెంకటేశ్వర రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజా, హౌసింగ్ పీడీ శివయ్య, వివిధ బ్యాంకుల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## మనబడి నాడు-నేడు పనుల నిర్వహణలో జాప్యం,లోపం లేకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలి

### జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్





కడప, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : మనబడి "నాడు-నేడు" పనుల నిర్వహణలో ఎక్కడా.. ఎలాంటి జాప్యం లేకుండా.. నాణ్యతా లోపం లేకుండా నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని జేసీ జి.గణేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ విసి హాలులో.. మనబడి "నాడు నేడు" ఫేజ్-2 పనుల పురోగతిపై విద్యాశాఖ, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఇంజనీరింగ్ అధికారులతో జేసీ జి. గణేష్ కుమార్.. సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ రెండవ దశ నాడు-నేడు పనులకు సంబంధించి 10 కాంపోనెంట్స్ ను ఎంపిక చేసిన అన్ని పాఠశాలల్లో జూన్ 10వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పనులు పూర్తి చేసిన తర్వాతే.. అదనపు తరగతుల నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. నాడు-నేడు పనులను.. సంబందిత ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ నాణ్యతలో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నిర్వహణలో నాణ్యతా లోపాలు వుంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా మండల స్థాయిలో మండల విద్యాశాఖ అధికారి, ఇంజనీరింగ్ అధికారి ఎప్పటికప్పుడు ప్రతి పనిని తనిఖీ చేస్తూ నివేదికలందించాలని తెలిపారు. ఇప్పటికే అన్ని పాఠశాలలను నాలుగు కేటగిరీలకు చెందిన సచివాలయ సిబ్బంది పర్యవేక్షించడం జరుగుతోందన్నారు. మొదటి దశ "నాడు-నేడు" అభివృద్ధి పనుల ప్రభావంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని.. అదే స్ఫూర్తితో రెండవ దశ నాడు-నేడు పనులను కూడా సకాలంలో పూర్తి చేసి.. రానున్న విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలలను అన్ని రకాల వసతులతో సుందరంగా తీర్చి దిద్దాలన్నారు. పాఠశాలల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం నిర్ణయించిన 10 అంశాలకు సంబంధించి ఎక్కడ రాజీ లేకుండా.. నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలన్నారు. నిర్వహణలో వైఎస్ఆర్ జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం.. పాఠశాలల్లో ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి.. విద్యార్థుల్లో చదువుపై మక్కువ పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా పిల్లల్లో పౌష్టికాహార లోపాలు కనిపించకుండా విద్యాశాఖ అధికారులు వైద్యాధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రాఘవ రెడ్డి, సమగ్ర శిక్ష ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీరాజ్ ఎస్.ఈ. శ్రీనివాసుల రెడ్డి, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ ఈఈ కరుణాకర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, మండల ఇంజనీర్లు, మండల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ



రాయచోటి టౌన్, ఏప్రిల్ 25ప్రభాతవార్త: ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రాయచోటి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్. కొండయ్య జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమకాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ ప్రమాదకర వ్యాధులు ప్రబలి మరణాలు కూడా సంభవిస్తాయని, దోమలు పెరగకుండా దోమలు కుట్టకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని కోరారు. ఈ ర్యాలీ స్థానిక ఏరియా హాస్పిటల్ నుండి ప్రారంభమై నేతాజీ కూడలి మీదుగా బస్టాండ్ వరకు కొనసాగింది. అనంతరం బస్టాండ్ సర్కిల్ నందు మానవహారం ఏర్పాటు చేసి మలేరియా నియంత్రణకు ప్రతిజ్ఞ చేశారు. దోమ పుట్టకూడదు దోమ కుట్టకూడదు, దోమతెరలు వాడండి, దోమకాటు నుండి రక్షణ పొందండి, వేపాకు పొగ దోమలకు సెగ, నిల్వ నీరు దోమలకు నిలయం లాంటి స్లోగన్లతో ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్‌వో డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, ఏరియా హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది, మలేరియా సబ్ యూనిట్ అధికారి జయచంద్ర, సిహెచ్‌వో నారాయణ, హెల్త్ ఎడుక్కేటర్ బలరామరాజు, సూపర్వైజర్ వెంకటేశ్వర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ కలందర్, టిబి సిబ్బంది నగేష్, ఉత్తమ్‌రెడ్డి, రాయచోటి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు

## పేదలకు మేలు చేసే ప్రభుత్వమిది..

### - బడుగు బలహీన వర్గాల హృదయాలలో నిలిచిన సీఎం జగన్



సంబేపల్లె, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: సంబేపల్లె మండలం శెట్టిపల్లె గ్రామంలో మూడో రోజు ఉదయం 5.30 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు విరామం లేకుండా సుమారు 600 పైఆ ఇళ్లను గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సందర్శించారు. ఎర్రటి ఎండను సైతం లెక్క చేయకుండా ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వెళ్లారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పనిచేయాలన్నారు. బడుగు, బలహీన వర్గాల హృదయాలలో సీఎం జగన్ నిలిచారని ఈ సందర్భంగా వివరించారు. ఆయన వెంట డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ ఆవుల నాగశ్రీలక్ష్మి, మాజీ జడ్పీటీసీ గొర్ల ఉపేంద్రారెడ్డి, గొర్ల రమేష్ రెడ్డి, సర్పంచ్ వెంకటరమణ నాయక్, మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ రాష్ట్ర కార్యదర్శి వడ్డీ వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ రామరాజు, లయన్ ఎర్రపురెడ్డి బ్రహ్మానందరెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి, వాయల్పాటి ఆనంద్‌కుమార్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, శివారెడ్డి, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ బుల్లి వెంకటరమణలతో కలిసి ఆయన గడప గడపకు మన ప్రభుత్వాన్ని మంగళవారం నిర్వహించారు. గాండ్లపల్లె, కొండ్రువాండ్లపల్లె, బండకాడ మాలపల్లె, నరసారెడ్డిగారిపల్లె, ఒంటిల్లు బిడికి, వడ్డెపల్లె, బలిజపల్లె, కొత్తపల్లె బిడికి, దండూరు వాండ్లపల్లె, రఘుపతిఇండ్లు, కొత్తవడ్డెపల్లె, బుర్రావాండ్లపల్లె, గాలివీటి ఇండ్లు, తాటిగుంట హరిజనవాడ, నాగిరెడ్డిగారిపల్లెలలో శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటా పర్యటన చేపట్టారు. గాండ్లపల్లెలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి అపూర్వ ఆదరణ లభించింది. గాండ్లపల్లె, సప్తగిరి, నేతాజీ, లక్ష్మి, ఆంజనేయ డ్వాక్రా సంఘాలకు ఒక్కో విడతలో రూ.5.40లక్షల చొప్పున మూడు విడతలుగా మొత్తం కలిపి రూ.16.20లక్షలు లబ్ధి వైఎస్ఆర్ ఆసరా కింద ఆర్థిక సహాయం అందిందని అక్క చెల్లెమ్మలు శ్రీకాంత్‌రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేశ్వరి భాయి, ఎంపీడీవో నరసింహులు, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, కిశోర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శివయ్య, రమణారెడ్డి, శంకరయ్య నాయుడు, డీలర్ వెంకటేశ్వరనాయుడు, తిరుపాల్ నాయక్, ఆనంద్‌రెడ్డి, మహేశ్వర, నాగరాజు, సర్పంచ్ దండు నాగభూషణ్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 27న జిల్లాలో గవర్నర్ పర్యటనను విజయవంతం చేయాలి

### జాయింట్ కలెక్టర్ గణేష్



కడప, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఈ నెల 27న జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా అధికారులందరు సమన్వయంతో పనిచేసి గవర్నర్ పర్యటనను విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ స్పందన హాలులో రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జేసీ జి.గణేష్ కుమార్, ఎస్పీ తుషార్ డూడి, డిఆర్వో గంగాధర్ గౌడ్ లతో కలిసి జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ మాట్లాడుతూ..రాష్ట్ర గవర్నర్ ఈ నెల 27 న అమీన్ పీర్ పెద్ద దర్గాను సందర్శించి, అనంతరం ఒంటిమిట్ట కోదండరామాలయాన్ని దర్శించుకోనున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో గవర్నర్ పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు.గవర్నర్ పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గవర్నర్ పర్యటించే ప్రాంతాలలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ పర్యటనకు ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు ఆర్డీవోలు ధర్మచంద్రా రెడ్డి, శ్రీనివాసులు, వెంకటరమణ, డ్వామా,డిఆర్డీఏ పీడిలు యదుభూషన్ రెడ్డి, ఆనంద్ నాయక్, జి జి హెచ్ సూపర్ ఇన్ టెండెంట్ డా. వెంకటేశ్వర రావు,ఆర్ %డ% బి ఎస్ ఈ మహేశ్వర రెడ్డి, డిటిసి మీరా ప్రసాద్, సిపివో వెంకట్రావు, డిఎస్పీ వెంకట శివా రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా వ్యాధి నిర్మూలకు చర్యలు చేపట్టాలి

### వైద్య ఆరోగ్య శాఖ రీజినల్ డైరెక్టర్ కోటేశ్వరమ్మ





కడప, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : మలేరియా వ్యాధి నిర్మూలనకు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని.. వైద్య ఆరోగ్య శాఖ జోన్-4 రీజనల్ డైరెక్టర్ డా. కొటేశ్వరమ్మ పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మలేరియా నిర్మూలన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక వైఎస్ఆర్ ఆడిటోరియంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వైద్య ఆరోగ్య శాఖ జోన్-4 రీజనల్ డైరెక్టర్ డా. కొటేశ్వరమ్మ మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా "0" శాతం మలేరియా కేసుల నమోదు చేయడమే ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. అందులో భాగంగానే.. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ రోజు భారీ ర్యాలీ నిర్వహించుకోవడం జరిగిందన్నారు. అందుకోసం అన్ని అనిబంధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుని వైద్య ఆరోగ్య శాఖ, జుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. కేవలం వైద్య సిబ్బంది మాత్రమే కాకుండా.. ప్రభుత్వ, ప్రయివేటు, స్వచ్చంద సంస్థల ఉద్యోగులు, విద్యార్థులు, మహిళా సంఘాలు, కళాకారులు ఈ మలేరియా నిర్మూలన ప్రక్రియను సామాజిక బాధ్యతగా స్వీకరించి ప్రజల్లో అవగాహన పెంచడంలో భాగస్వామ్యం కావాలన్నారు. మలేరియా, ఇతర జ్వరాలకు ప్రధాన కారకం అయిన దోమలను నిర్మూలించే చర్యలను పంచాయతీ, మున్సిపాలిటీల పరిధిలో విధిగా చేపట్టాలన్నారు. పారిశుధ్యం మెరుగు పరిస్తే.. ఆరోగ్యం మన సొంతం అవుతుందన్నారు. ఇప్పటి వరకు చుస్తే.. జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ పరంగా జిల్లాలో ఎలాంటి కొరత లేకుండా, వైద్య సేవలు అందించడంలో వైద్య సిబ్బంది ఎంతో కృషి ఉందన్నారు. ముఖ్యంగా గ్రామ స్థాయిలో ఇంటింటికీ వెళ్లి ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచడంలో "ఆశా" వర్కర్లు నిర్వహిస్తున్న పాత్ర అభినందనీయం అన్నారు. డిఎంహెచ్ఓ డా. నాగరాజు మాట్లాడుతూ మలేరియా వ్యాధి నిర్మూలన కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. మలేరియా వ్యాధి నివారణ ప్రతి ఇంటి నుండి మొదలవ్వాలి అని మలేరియా వ్యాధి ప్రబలకుండా దోమల పెరుగుదలను అరికట్టాలన్నారు. ఇళ్లలో దోమల రిపెల్లెంట్స్, దోమ తెరలు వాడడం, ఇంటి కిటికీలకు మెష్ ఏర్పాటు లాంటి చర్యల ద్వారా దోమ కాటు నుండి రక్షించుకోవచ్చని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో భాగంగా మురుగు నీరు ఎక్కడా నిలవకుండా పారేలా చేసుకోవాలన్నారు. తద్వారా దోమల ఉత్పత్తి పెరిగే అవకాశాలు తగ్గుతాయని సూచించారు.

**నగరంలో మలేరియా నిర్మూలన దినోత్సవ ర్యాలీ**

సమావేశ కార్యక్రమానికి ముందు.. పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి మద్రాస్ రోడ్డులోని వైఎస్ఆర్ ఆడిటోరియం వరకు ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. నాగరాజు జెండా ఊపి ప్రారంభించగా.. వైద్యులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అలర్ట్‌గా ఉండాలి

### - జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



కడప క్రైం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ మంగళవారం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ వ్యక్తిగత సమాచారంతో పాటు మీ వేలి ముద్రలను తరచుగా సమాచారం నిమిత్తం ఎవరికైనా ఇస్తుంటారా అయితే మీ ఖాతా ఖాళీ అయ్యే అవకాశం ఉందన్నారు. ఎందుకంటే ఈ మధ్య కాలంలో సైబర్ నేరగాళ్లు వేలి ముద్రలను ఆధారంగా చేసుకొని ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. ఈ తరహా మోసంలో మొదటగా సైబర్ నేరగాళ్లు మీ వ్యక్తి వివరాలను అనగా ఆధార్‌కార్డు వివరాలు, మీ బ్యాంకు ఖాతా వివరాలు, మీ వేలి ముద్రలను వివిధ మార్గాల ద్వారా సేకరిస్తారు. ఆ విధంగా సేకరించిన మీ యొక్క ఖాతా నుంచి డబ్బులను డ్రా చేసుకుంటున్నారు. ఈ విషమైన డబ్బును డ్రా చేసే పద్ధతినే ఏఈపీఎస్ అంటారు. ఈ ఏఈపీఎస్ ద్వారా డబ్బులను పొందటం కోసం వమీ యొక్క ఖాతాక లింకు అయిన ఆధార్ కార్డు వివరాలతో పాటు మీ యొక్క వేలి ముద్రలు అవసరం. ఈ ఏఈపీఎస్ విత్‌డ్రా సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడైతే ఏటీఎం సౌకర్యం అందుబాటులో ఉండదో ఆ ప్రాంతాల్లో నగదును ప్రజలు తీసుకోవడం కోసం కల్పించారు. ఈ రకంగా నగదును రూ.10వేలు లోపు మన సౌకర్యం నిమిత్తం డ్రా చేసుకునే అవకాశం కల్పించారు. ఈ రకంగా బ్యాంకు ఖాతాను బట్టి ఎన్ని సార్లయినా సైబర్ నేరగాళ్లు ఈ సౌకర్యాన్ని వినియోగించి ఖాతా దారుల ఖాతాలను ఖాళీ చేస్తున్నారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

మీరు బ్యాంకు ఖాతాకు ఇచ్చిన ఆధార్‌కార్డు, ప్రూఫ్ స్థానంలో ఇతర ఐడీ ప్రూఫ్‌ను ఇవ్వండి, మీరు తరచుగా మీ యొక్క ఖాతా బ్యాలెన్స్ చెక్ చేసుకోవాలి, మీ వ్యక్తిగత సమాచారాన్ని వేలిముద్రలను అనవసరంగా ఇవ్వకండి. మీకు ఆధార్ ద్వారా డబ్బులు ఉపసంహారణ అవసరం లేదు అనుకుంటే మీరు వెంటనే మీ బ్యాంక్‌కు వెళ్లి మీ ఖాతాకు ఉన్న ఆధార్ ద్వారా డబ్బు డ్రా చేసుకునే ఆప్షన్ తొలగించుకోవాలి. ఆధార్ కార్డు ద్వారా బయోమెట్రిక్‌ను లాక్ చేసుకోవచ్చు. లేదా గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఎం ఆధార్ డౌన్‌లోడ్ చేసుకొని యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. తరువాత ఓపెన్ చేసి యాప్ లోకి వెళ్లి యాక్సస్ ఆల్ మరియు అలో చేయాలి. రిజిస్టర్ మొబైల్ నంబరు నమోదు చేసి మొబైల్‌కు వచ్చిన ఓటీపీని నమోదు చేయాలలి. ఆధార్ నంబరును రిజిస్టర్ చేసుకోవాలి. ఎంటర్ ఆధార్ నంబర్ క్యాప్చా నంబర్, రిజిస్టర్ ఓటీపీ అని వస్తుంది. వెరిఫై ఎంట్రీ, ఆధార్ లాక్ ..తద్వారా ఆధార్‌ను లాక్ చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ఎవరైనా మోసపోతే సైబర్ క్రైం గో.ఇన్ లేదా 1930కి ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ విజ్ఞప్తి చేశారు.

ఎంపీ చేతులు మీదుగా అవార్డు ప్రధానం IIలో

రాజుకుంటలో ఘనంగా గంగమ్మజాతర సంబరాలు
విద్యుత్తుదీప కాంతులతో విరాజిల్లుతున్న గ్రామం
వార్త IVవ పేజీలో

## మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ



దువ్వూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:

మండల పరిధిలోని జిల్లెళ్ల గ్రామంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా డా.షేక్ రోహిని ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సర్ రొనాల్డ్ దాస్ అనే శాస్త్రవేత్త మలేరియా వ్యాధి ఆడ అనాలఫిస్ దోమ ద్వారా వస్తుందని ఏప్రిల్ 25న కనుగొనడంతో ప్రపంచమంతా మలేరియా దినోత్సవం జరుపుతారన్నారు. మలేరియా నివారణకు నిల్వ నీరు ఉండరాదని, దోమ కుట్టకూడదని పేర్కొన్నారు. దోమల వల్ల జ్వరాలు వస్తాయని దోమ కాటు మలేరియాకు చేటు అన్నారు. దోమ తెరలు వాడి ఆరోగ్యంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. జిల్లెళ్ల గ్రామంలో 70 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో విజయకుమారి, మునిస్వామి పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి



కడప కార్పొరేషన్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:

ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు రెండు మాసాలు పొడిగించాలి. అందరికీ సౌలభ్యంగా ఉండే ప్రొసీడింగ్స్ సులభతరం చేయాలి. ఈపీఎఫ్ఓ కార్యాలయాల వద్ద ఆన్‌లైన్‌లో జాయింట్ ఆప్షన్ ఫారాలను తీసుకోవడానికి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎంవీ నారాయణ, రీజియన్ కార్యదర్శి వై.రవీంద్రనాథ్‌వర్మ పేర్కొన్నారు. మంగళవారం కడప ఈపీఎఫ్ఓ కార్యాలయం ఎదుట ఏపీఎస్ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నేతలు ధర్నా చేపట్టారు. డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. అనంతరం ఈపీఎఫ్ఓ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు వై.రాజారెడ్డి, శేషాద్రి నాయుడు, నాగయ్య, జేఎంఆర్ నాయుడు, ఎన్ఎస్.రావు, ఎస్.రామిరెడ్డి, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలుకు జగన్‌ను మళ్ళీ సిఎం కావాలి

### పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



గుర్రంకొండ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు అమలుకావాలంటే ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని మళ్ళీ సిఎంను చేస్తేనే పథకాలు కొనసాగుతాయని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళ వారం స్థానిక ప్రభుత్వ ఆవరనలో వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి, గుర్రంకొండ సర్పంచ్ జమీర్‌అలీఖాన్‌లు మాట్లాడుతూ ఇది వరకూ మునుపు ఏముఖ్యమంత్రీ సంక్షేమ పథకాలు అమలు చేయలేనివి ప్రస్తుతం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని కొనియాడారు. కళ్ళబొల్లి మాటలు చెప్పే చంద్రబాబు మాటలు నమ్మొద్దని, యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్న లోకేష్ మాటలు నమ్మొద్దని అన్నారు. ప్రజలకు స్పష్టమైన హామీలు ఇవ్వలేని తెలుగుదేశంపార్టీ మాటలు నీటి మూటలేనని ఎద్దేవా చేశారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు చేయలేనోడు ఇప్పుడు ఏమి చేస్తాడని ధ్వజమెత్తారు. 825 డ్వాక్రా గ్రూపులకు రూ. 7 కోట్లకు పైగా ఆసరా చెక్కును గ్రూపులకు అందజేయడం జరిగింది. ప్రతి మహిళనూ లక్షాధికారిని చేసే ఉద్దేశ్యంతోనే సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అప్పల్ల, మండల జెడ్‌పిటిసి ముక్తియార్‌అలీఖాన్, మండల ఆర్‌బికె డైరెక్టర్ జయచంద్రారెడ్డి, ఎంపిటిసి ఖధీర్, సర్పంచ్ మస్తాన్‌రెడ్డి, నాయకులు చిన్న మస్తాన్‌రెడ్డి, జ్యోతిరెడ్డి, నల్లకాసుల శేకర్, సుధాకర్, నాగేంద్రకుమార్, నూర్ పాల్గొన్నారు.

## ఎంపీ చేతులు మీదుగా అవార్డు ప్రధానం



పీలేరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్తః

జిల్లా ఉత్తమ సర్పంచిగా ఉత్తమ పంచాయతీగా జిల్లా అధికారులు పీలేరు గ్రామాన్ని ఎంపిక చేయడం ఎంపిక కాబడిన అవార్డును రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల చేతులు మీదుగా అవార్డు అందుకోవడం హర్షించదగ్గ విషయం అని సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా అన్నారు. మంగళ వారం ఆయనకు ఎంపీ ఎమ్మెల్యేలు ఉత్తమ సర్పంచి అవార్డుతో పాటు అభివద్ధి పథంలో పీలేరు గ్రామాన్ని నడిపించేందుకు కషిచేయాలని వారు తెలిపినట్లు ఆయన అన్నారు. వారు ఇచ్చిన స్ఫూర్తితో పీలేరు గ్రామ పంచాయతీని అన్ని రంగాలలో మంత్రి పెద్దిరెడ్డి ఆశీస్సులతో ముందుకు తీసుకు వెళ్లేందుకు కషి చేస్తానని సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా తెలిపారు. వారపు సంతలో ఎక్కడా గేటు వసూలు చేయకుండా చర్యలు తీసుకున్నాం, కొందరికి గుర్తుంపు కార్డులు కూడా అందజేశామని తెలిపారు.

## జగనన్నే మా భవిష్యత్తు మానమ్మకం

రామసముద్రం, ఏప్రిల్ 25 ప్రభాతవార్తః

మండలంలోని చెంబకూరు పంచాయితీలో వైఎస్ఆర్ నాయకులు చంద్ర, వైఎస్ఆర్ సిపి నాయకులు ప్రతి గడప గడపకు వెళ్ళి ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. నవరత్నాలు భాగంగా ప్రతి ఇంటిలో ఏ సమస్య ఉన్నా సచివాలయ వాలంటీర్‌స్‌చే సచివాలయ కన్వీనర్లకు చెప్పమని తెలిపార. ఈ కార్యక్రమంలో షంషీర్, చంద్రశేఖర్ జాద్, అంబరీస్, చంద్ర, రాజన్న, ఆంజి, నాయకులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీరామానుజ జయంతి ఉత్సవం

రామసముద్రం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరస్వామి దేవాలయంలో శ్రీరామానుజ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగింది. రామానుజస్వామికి అర్చకులు కులశేఖర్ బట్టర్ ఆధ్వర్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులకు శ్రీరామనుజస్వామి దర్శనం కల్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్మశాన వాటిక మౌళిక వసతులకు రూ.1,01,116లు విరాళం

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :



రూ. 51,116లు చెక్కును అందజేస్తున్న యాదాళ్ళ జయసింహ రాజు

బద్వేలు పట్టణంలోని మైదుకూరు రోడ్‌లో ఉండే శ్రీ ఆర్యవైశ్య శ్మశాన వాటికలో మౌళిక వసతులు ఏర్పాటు కోసం శ్రీ రాఘవేంద్ర గ్రాండ్ కల్యాణ మండపం, యాదాళ్ళ హార్డ్‌వేర్స్ యజమాని యాదాళ్ళ జయసింహ రాజు, సతీమణి కాత్యాయణి కుటుంబ సభ్యులు 1,01,116 రూపాయలు విరాళాన్ని ప్రకటించి ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ మెంబర్ సముద్రాల పుల్లయ్యకు ముందుగా 51,116 రూపాయలు చెక్కును అందజేశారు. అలాగే వెరైటీ షూ మార్ట్ యజమాని సోమిశెట్టి భాస్కర్ శ్మశాన వాటికలో వసతుల కోసం 1,01,116 రూపాయలు విరాళాన్ని ప్రకటించి ముందుగా 50 వేల రూపాయలు చెక్కును అందజేశారు. అనంతరం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ మాట్లాడుతూ గతంలో ఆర్యవైశ్య శ్మశాన వాటికలో ఎవరైనా అకాల మృతి చెందినపుడు కనీస వసతులు కూడా లేకపోవడంతో దహన సంస్కారాల కార్యక్రమాలకు అనేక ఇబ్బందులు పడుతూ ఉండేవారని, రోజు రోజుకూ పట్టణంలో ఆర్యవైశ్య కుటుంబాల సంఖ్య పెరుగుతున్నాయని, అందుకు అనుగుణంగా ఎవరైనా అకాల మరణం చెందినపుడు శ్మశాన వాటికలో అంత్యక్రియలకు అవసరమైన మౌళిక వసతులు ఏర్పాటు చేసేందుకు పలువురు దాతలు ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందజేయడం సంతోషకరం అన్నారు. శ్మశాన వాటికలో అవసరమైన అన్ని రకాల వసతులను ఏర్పాటు చేస్తామన్నారు.

## విద్యుత్ వైరు తెగి పడి వ్యక్తి మృతి

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పరిధిలోని విద్యా నగర్‌లో నివాసం ఉండే పల్లె గోపయ్య (48) అనే వ్యక్తి మం గళవారం నూతనంగా నిర్మించుకున్న వారి గృహంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తెగి మీద పడడంతో మృతి చెందినట్లు సమాచారం. మృతునికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు. విద్యుత్ షాక్‌కు గురైన గోపయ్యను వెంటనే హాస్పిటల్‌కు తీసుకువెళ్ళే లోపే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసు కున్న సీఐ వెంకటే శ్వర్లు, ఎస్ఐ కత్తి వెంకట రమణ సంఘటనా స్థలానికి చేరు కొని వివరాలు తెలుసుకున్నారు. సమాచారం తెలుసుకున్న మున్సిపల్ వైస్ ఛైర్మె న్ గోపాలస్వామి మృతిచెందిన గోపయ్య భౌతిక కాయాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. అట్లూరు మండలంలోని ముం పుకు గురైన రాఘవరెడ్డిపేటకు చెందిన పల్లె గోపయ్య గత 16 సంవత్సరాలుగా బద్వేలు పట్టణంలోని విద్యా నగర్‌లో నివాసం ఉంటూ కౌలు భూములు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవారు. అయితే ఇంటి యజమాని అకస్మాత్తుగా విద్యుత్ వైరు తెగి మృతిచెందడంతో వారి కుటుంబంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకునే విధంగా చొరవ తీసుకుంటామని మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## ప్రజల సహకారంతోనే మలేరియా నిర్మూలన

కేవి.పల్లె ఏప్రిల్ 25 ప్రభాతవార్తః



పరిసరాల పరిశుభ్రత పాటించి దోమల నిర్మూలనకు ప్రజలందరు సహక రించినప్పుడే మలేరియా నిర్మూలన సాధ్యమని గర్నిమిట్ట పీహెచ్‌సీ వైద్యాధి కారి శ్యామల అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరోగ్య సిబ్బందితో కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మలేరియా ప్రాణాంతక జ్వరమని దీనిపట్ల నిర్లక్ష్యం వహిస్తే మెదడుకు సోకి ప్రాణాన్ని హరించేస్తుందన్నారు. ప్రజలు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసు కోవాలని ఓవర్‌హెడ్ ట్యాంకులు, నీరు నిల్వ లేకుండా చూసుకోఆలన్నారు. కాలువల్లో వ్యర్థాలు, చెత్త వేయరాదని కనీసం వారానికి ఓసారి పూలకుండీల్లో తొట్టెలతో నీరు తొలగించాలన్నారు. కార్యక్రమంలో వైద్యురాలు రేష్మ, భాగ్య లక్ష్మీ, రమాదేవి, కష్ణయ్య, పురుషోత్తం, చెన్నమ్మ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

కేవిపల్లె, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



మండలంలోని వగళ్ల గ్రామ సచివాలయ ప్రాంగణంలో మంగళవారం స్థానిక సర్పంచి నల్లపురెడ్డి రెడ్డి కాంతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన భాస్కర్ నేత్రాలయ ఆసుపత్రి వారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఈశిబిరంలో కంటి చూపు తగ్గినవారు, వైద్య చికిత్సలు చేయించుకున్నారు. 32 మందికి కంటి చూపులో పొరలు ఉన్నట్లు గుర్తించారు. శిబిరానికి వచ్చిన వారికి భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో రామ కొండారెడ్డి, షౌకత్ అలీబాషా పాల్గొన్నారు.

## ప్రయాణికులకు మౌళిక సదుపాయాలపై దృష్టి సారించాలి

### – నెల్లూరు బస్సు వెంటనే పునరుద్దరించాలి

### అన్నమయ్య జిల్లా ఆర్ఎం రాము



పీలేరు, ఏప్రిల్ 25ప్రభాతవార్తః

ప్రయాణికులకు మౌళిక వసతులు కల్పించే విషయమై పర్యవేక్షణ అధికారులతో సమావేశమై మాట్లాడుతూ విధులు ఏవిధంగా నిర్వహిస్తున్నారు అని ఆరా తీశారు. అధికారులు తెలిపిన సమాధానంపై అసంతప్తి వ్యక్తం చేసి ఇకపై సక్రమం గా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పీలేరు నుంచి నెల్లూ రు బస్సు సర్వీసును మళ్లీ పునరుద్దరిస్తున్నట్లు తెలిపారు. బస్టాండులలో ఎమ్మా ర్పీ ధరలకే ప్రయాణికులకు విక్రయించాలని యజమానులకు సూచించాలని డీఎంకు ఆదేశించారు. తిరుపతి ప్లాట్ ఫామ్ వద్ద ప్రమాదకర స్తితిలో కూలిపోయే దుస్తితిలో ఉందని పాత్రికేయులు ఆర్ ఎం దష్టికి తీసుకువచ్చారు. ఈసమస్యలపై డిపో మేనేజరు తో మాట్లాడుతూ ఆర్ఎం తగిన చర్యలు చేపట్టి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న బోరులో నీటి శాతం తగ్గిందని దీంతో నీటి కొరత అప్పుడప్పుడు ఏర్పడుతున్నదని డీఎం కుమార్ వివరించారు. వెంటనే స్పందించిన ఆర్ఎం రాము ఉన్నతాధికారులతో మాట్లాడి నూతన బోరు డ్రిల్లింగ్‌కు ప్రతిపాదనలు పంపాలని అనుమతులు వచ్చిన వెంటనే బోరు తవ్వకం ప్రారంభించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్యలపై దష్టి పెట్టి ప్రత్యేక శ్రద్దతో నిత్యం పర్యవేక్షిస్తూ ప్రయాణికులకు ఇబ్బం దులు కలగకుండా ఆర్టీసీ ఆదాయం మార్గాలను కూడా పెంచుకోవాలని సూచించారు. ఆర్టీసీ కార్గో కార్యాలయంను ఆర్ఎం తోపాటు డైరెక్టర్ రాజారెడ్డి, పర్యవేక్షించి రికార్డులు పరిశీలించి అనంతరం ఆదాయ మార్గాలపై పలు సూచనలు తెలిపారు. కార్గో అభివద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎం బండ్లకుమార్, ఎస్టీఐ సుధాకర్, బీఎసం రెడ్డెప్ప, కార్మికులు పాల్గొన్నారు.

## మలేరియా నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత



వాల్మీకిపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్తః

మలేరియా నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల వైద్యాధికారి శ్రీవిద్య అన్నారు. మంగళవారం మండలంలోని చింతపర్తి పీహెచ్‌సీ వైద్యశాల ఆవరణలో మలేరియా వ్యాధిపట్ల ప్రజలకు అవగాహన సదస్సుతోపాటు గ్రామంలో వైద్య సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీవిద్య మాట్లాడుతూ మలేరియా జ్వరం ప్లాస్మోడియం అనే పరాన జీవి వల్ల వస్తుందన్నారు. దోమ కాటు ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఫైలేరియా, వంటి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందన్నారు. దోమ కుట్టిన 14 రోజులు అనంతరం జ్వరం లక్షణాలు బయటపడుతాయన్నారు. ఈజ్వరాల నివారణ కోసం ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సూపర్ వైజర్లు సుధాకర్, పూర్ణమ్మ, కిరణ్‌బాబు, వలిసాబ్ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే అజెండా



వాల్మీకిపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్తః

నియోజకవరగ ంలో ప్రజా సమస్యల పరిష్కారమే తమ అజెండాగా పని చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళ వారం మండలంలోని చింతపర్తి పంచాయితీలలో గడపగడపకు ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో గడపగడపకు ఎమ్మెల్యే వెల్లి గ్రామసమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారందరికి ఇల్లు మంజూరు చేస్తామన్నారు. అంతకు మునుపు మహిళలకు ఇంటి స్థలం అనుభవ(పొజిషన్ సర్టిఫికేట్) దవీకరణ పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. త్వరలోనే స్థలాలులేని నిరుపేదలకు సైతం ఇంటి స్థలాలను చూపుతామన్నారు. నిరుపేదలకు ఆర్థికంగా ఆదుకునే క్రమంలోనే రాష్ట్రంలో నవరత్నాల పథకం అమలు అవుతుందన్నారు. గ్రామ సమస్యలను మా దష్టికి తీసుకొస్తే పరిష్కారం చూపుతామన్నారు. అనంతరం స్థానిక సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దష్టికి తీసుకొస్తే పరిష్కారం చూపుతామన్నారు. సమస్యలను ప్రజల సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకురావడంతో పరిష్కారమయ్యే సమస్యలను సంబంధించిన అధికారులను పిలిచి అక్కడికక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, వైకాపా నాయకులు రమేష్, లక్ష్మీనారాయణ రెడ్డి, ఫారూక్, నరసింహులు, ఆర్‌బీకే ఛైర్మన్‌నీళ్ల భాస్కర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గడువులోపు సమస్యలు పరిష్కరించకుంటే నిరసనలు



మదనపల్లె, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :

సమస్యలపై ప్రజలకు ఇచ్చిన గడువులోపు అధికారులు పరిష్కరించాలని లేని పక్షంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ రాందాస్‌చౌదరి అధికారులకు తెలిపారు. మంగళవారం మదనపల్లె రూరల్ మండలం కొళ్ళబైలు పంచాయితీ బృందావన్ కాలనీ, బయ్యారెడ్డికాలనీ, ఇందిరమ్మ కాలనీవాసులతో కలసి ఎంపిడిఓ తాజ్‌మస్రూర్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యలను ఇటీవల జనం కోసం జనసేన కార్యక్రమంలో పార్టీ రాయలసీమ కన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి, మహిళలు గుర్తించారు. నీటిసమస్య, రోడ్లు, డ్రైనేజి వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఎంపిడిఓకు విన్నవించారు. స్పందించిన ఎంపిడిఓ నీటిసమస్య పరిష్కారంకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జంగాల శివరామ్, ఐటి విభాగం జగదీష్, రెడ్డమ్మ, కుమార్, లక్ష్మీపతి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కురబ, కురుమ నూతన జిల్లా కార్యవర్గం ఎన్నికలు



మదనపల్లె, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ కురబ, కురుమ రాష్ట్రసంఘంచే చిత్తూరుజిల్లా నూతన కార్యవర్గం ఎన్నికలు మే 7న నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కురబ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు తెలిపారు. ఈ ఎన్నికకు పుంగనూరు, చిత్తూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం, జీడినెల్లూరు, నగిరి నియోజకవర్గంలోని కురబ, కురుమ కులస్థులు, యుత, మహిళలు అందరూ పాల్గొనాలని తెలిపారు. ఎన్నికలు మే 7న ఉదయం 10.30గంటల నుంచి మద్యాహ్నం 3గంటల వరకు మదనపల్లెలోని శ్రీరస్తు కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కులబాంధువులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ

ఖాజీపేట ఏప్రిల్ 25, ప్రభాతవార్త



ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియాకు సంబందించి సమావేశం, ర్యాలీ డాక్టర్ ఎస్. ముబీనా ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ అనంతరం డాక్టర్ ఎస్. ముబీన్ మాట్లాడుతూ మలేరియా రహిత సమాజమే మన అందరి బాధ్యత అని, మలేరియా అవగాహనతోనే నిర్మూలన అని, ఆడ అనాఫిలాస్ దోమ ద్వారా మలేరియా వ్యాపిస్తుందని, దానితోనే ప్రాణాంతకం అవుతుందని డాక్టర్ ముబీన్ తెలియజేశారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య, బి.నాగభూషణం, సిహెచ్ఓ వెంకట సుబ్బమ్మ ఆశా నోడల్ పర్సన్ అరుణకుమారి, సూపర్ వైజర్స్ సునీల్ కుమార్, కృష్ణప్రియ, ఫార్మసిస్ట్ కేశవయ్య, ల్యాబ్ టెక్నీషియన్ దుర్గా ప్రసాద్,హెల్త్ అసిస్టెంట్ మోహన్ కృష్ణయ్య యం ఎల్ హెచ్ పి లు(సిహెచ్ఓ లు ), ఏయన్‌యంలు పాల్గొన్నారు.

## కోటి సభ్యుల పోస్టర్లు ఆవిష్కరణ



రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

రాష్ట్రంలో జనాకర్షిత ప్రభుత్వం వైసిపిదేనని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా కోటి సభ్యత్వం చేసిన సందర్భంలో ఆయన సంబంధిత పార్టీ నాయకులతో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని రైల్వేకోడూరు వైసిపి కార్యాలయంలో ప్రారంభించారు. జగనన్నే మా నమ్మకం కార్యక్రమానికి రాష్ట్రంలో విశేష స్పందన లభించిందని, ఇలాంటి సంక్షేమ పథకా లను ఏర్పాటు చేయడంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. ఆర్థిక పరిస్థితులు అస్తవ్యస్థంగా ఉన్నా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని కొరముట్ల అన్నారు. అదేవిధంగా ప్రజలు కూడా ప్రతిపక్ష పార్టీలవారిని నమ్మే స్థితి లేదని, వారు చౌకబారు ప్రకటనలకే అంకితమవుతున్నారని ఎమ్మెల్యే కొరముట్ల అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, పుల్లంపేట జడ్‌పిటిసి దార్ల రామనాథం, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, సుధాకర్‌రాజు, నాయిని హరిక్రిష్ణారెడ్డి, గోపి, మల్లు క్రిష్ణారెడ్డి, రమణారెడ్డి, దొంతిరెడ్డి రాజారెడ్డి, రమేష్, ప్రతాప్‌రెడ్డి, నరసింహారెడ్డి దామర్ల సిద్దయ్య, బత్తల సుబ్రమణ్యం, బుల్లెట్ శివ, పురుషోత్తం పాల్గొన్నారు.

## జెడ్ హెచ్‌డీసీ ఆక్రమిత భూములు అర్హులకు అందాలి : సిపిఐ



ఓబులవారిపల్లె, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలంలో ఉన్న చిన్నఓరంపాడు, లింగిరెడ్డిపల్లె, చిన్నంపల్లె, పెద్దఓరంపాడు రెవెన్యూ పొలంలో బడా బాబులు ఆక్రమించిన ఆక్రమిత భూములను అర్హులైన నిరుపేదలకు అందజేయాలని సీపీఐ మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ, డీహెచ్‌పీ ఎస్.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దార్ల నాగేశ్వర రావు ఆధ్వర్యంలో తహసీల్దారుకు వినతిపత్రం అందించారు. గత కొంత కాలంగా జెడ్‌మెచ్‌డీసీ భూములు సర్వే నెంబర్లు 2730, 2873, 800 తదితర నెంబర్లలో చిన్న ఓరంపాడు పరిధిలో అధికంగా ఆక్రమించి కొందరు క్రయ విక్రయాలు జరిపి కలెక్టర్ పేరుతో ఉన్న ఈ భూములు జీవనోపాధి కోసం ప్రభుత్వం అందిస్తే కొందరికి అగ్రవర్ణాల వారికి విక్రయించినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఈ పంచాయతీల్లో డి-ఫారాలు ఉండి అర్హత పొందిన వారికి భూములు దక్కఉండా కొందరు గతంలో ఉన్న రెవెన్యూ అధికారులతో లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకొని ముడుపులు అందించి పట్టాలు చేయించుకున్నారని వారు వివరించారు. అర్హులైన నిరుపేదలకు భూ పంపిణీ జరిగేంత వరకు భూ పోరాటాలు చేస్తుంటామని అధికారుల సహకారంతో సర్వే నెంబర్లను పూర్తిగా రికార్డులు పరిశీలించి గతంలో కలెక్టర్ ఇచ్చిన పేర్లు, పట్టాల ప్రకారం అందేలా చూడాలని వారు వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు తిరుమలయ్య, రోజమ్మ పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీలో శిక్షణ

పుల్లంపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

పుల్లంపేట మండలంలో మంగళవారం ఆదర్శ పాఠశాలలో సామాజిక తనిఖీ మీద శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంఇఒ రంగనాథయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మాస్టర్ ట్రైనర్ నరసారెడ్డి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారి అధ్యక్షతన శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిక్షణలో సామాజిక తనిఖీలో భాగంగా పాఠశాల కమిటీ, తల్లిదండ్రుల పాఠశాల పర్యవేక్షణ గురించి వాటి నమోదును యాప్‌లో నమోదు చేయడం గురించి వివరించడం జరిగిందని ఎంఇఒ రంగనాథయ్య వివరించారు. తల్లిదండ్రుల కమిటీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అందరి భాగస్వామ్యంతో పాఠశాలలో సామాజిక తనిఖీ నిర్వహించడం జరుగుతుందని, ఆరు రకాల శిక్షణపై ఈ సామాజిక తనిఖీ ఉంటుందని ఎంఇఒ తెలియజేశారు. పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల కమిటీలో భాగస్వాములను చేయుట అంశాలపై ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. ఈ నెల 29 లోపు ఈ పనిని పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌సి సిబ్బంది, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## పోతుల ఆధ్వర్యంలో అన్నదానం, చీరలు పంపిణీ

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:



పోతుల వెంకట రామిరెడ్డి సతీమణి సరస్వతమ్మ వర్ధంతి సందర్భంగా మంగళ వారం స్థానిక ఏడురోడ్ల కూడలిలోని పోతుల ట్రావెల్స్ ఆవరణలో అన్నదానం, పేదలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పోతుల చిన్న ఓబుల్‌రెడ్డి, కంచమ్మ సరస్వతమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాల నుంచి పేదలకు అన్నదానం చీరలు పంపిణీ చేస్తున్నా మన్నారు. తన సతీమణి ఆశయాల మేరకు పేదలకు అన్నదానం, చీరల పంపిణీ చేస్తున్నామన్నారు. పేదలు సుఖ సంతోషాలతో ఉండాలని అప్పుడే ఆమె ఆత్మకు శాంతి చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. సరస్వతమ్మ వర్ధంతి రోజున ఒక పండగలాగా పేదలకు అన్నదానం, వస్త్రాల పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పోతుల ఓబుల్‌రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దోమలు పుట్టకుండా ..మలేరియా రాకుండా చేద్దాం

సంబేపల్లె, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:



ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా సంబేపల్లె ప్రభుత్వ ఆసుపత్రి వవైద్య సిబ్బంది మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి నుంచి సంబేపల్లె బస్టాప్ వరకు దోమల పుట్టకుండా చేద్దాం.. మలేరియా రాకుండా చేద్దామంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డా.సూర్యనారాయణ, డా.భగవద్గీతలు మాట్లాడుతూ దోమలు పుట్టకుండా చేద్దాం.. దోమలు రాకుండా చేద్దాం పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఏటా ఏప్రిల్ 25వ తేదీ ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహిస్తారని తెలిపారు. మలేరియా వ్యాధి నిరఉూమ్మలన ప్రజల్లో ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పించడమే మలేరియా దినోత్సవం. మలేరియా అనేది దోమ కాటుతో సంక్రమిస్తుందని మలేరియా పరాన్నజీవి వల్ల కలిగే ఒక రోగమని వారు తెలిపారు. మనిషి రక్తంలో పరాన్నజీవి చేరినప్పుడు మలేరియా సోకుతుందని దోమలు కుట్టబం ద్వారా ఈ మలేరియా వ్యాపిస్తుందని మలేరియా సోకినప్పుడు మనిషిలో చలి జ్వరంతో బాధపడతారని సాధారణంగా దోమలు కుట్టి సంక్రమణ జరిగిన 10-15 రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. అయితే పరాన్న జీవులు మనిషి శరీరంలో సుమారు ఒక సంవత్సరం పాటు కూడా నిద్రాణంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. దోమల ద్వారా సంక్రమించే మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా బోధకాల వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. దోమల అభివృద్ధి చెందకుండా ఉండాలంటే పల్లెల్లో వేపాకు పొగ, దోమ తెరలు వాడాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలలో మురికి కాల్వలు, చెత్త చెందారం లేకుండా మురికి నిల్వ లేకుండా వారానికి ఒకసారి కిరోసిన్ లేదా ఆయిల్ నిల్వ ఉన్న మురికి నీటిపై చల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బడిశెట్టి దేవేంద్ర, సీహెచ్‌వో రాణి, సూపర్ వైజర్లు సదాశివరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై వేధింపులు తగదు

– ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ మహమ్మద్ ఇర్షాద్ హెచ్చరిక



**కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**

పాఠశాలల సందర్శనల పేరుతో ఉపాధ్యాయులను వేధించడం మానుకోక పోతే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖాధికారులు తగు మూల్యం చెల్లించుకోక తప్పదని ఏపీ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) కడప జిల్లా సెక్రటరీ జనరల్ ఎస్.మహమ్మద్ ఇర్షాద్ హెచ్చరించారు. పాఠశాల సందర్శన పేరుతో పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం, వేధించడాన్ని నిరసిస్తూ ఏపీ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం మధ్యాహ్నం కడప పట్టణంలోని మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్ సెంటర్ వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ముఖ్య కార్యదర్శి తీరు విద్యా వ్యవస్థను గాడిలో పెట్టే విధంగా లేదని, నిర్వీర్యం చేసే విధంగా ఉందని విమర్శించారు. విద్యా వ్యవస్థలో లోపాలుంటే సరిదిద్దాల్సింది పోయి వ్యవస్థ మొత్తాన్ని లోపాల పుట్టగా చూపిస్తున్నారని చిన్న చిన్న కారణాలతో ఉపాధ్యాయులను వేధించడం, మెమోలు, షోకాజ్ నోటీసులు సస్పెన్షన్లతో ఉపాధ్యాయులను భయబ్రాంతులకు గురి చేస్తూ మొత్తం లోప మంతా ఉపాధ్యాయులదేనని విపరీత ధోరణితో ప్రజలలో చులకన చేసేలా చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులు షూస్ ధరించలేదని, యూనిఫాం ధరించ లేదని, వర్కు బుక్స్ పూర్తి చేయలేదని అనేక కారణాలు చూపిస్తూ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటున్నారని కానీ గత విద్యా సంవత్సరంలో జూన్ నుంచి నవంబరు వరకు పుస్తకాలని సరఫరా చేసిన ప్రభుత్వ లోపాన్ని గురించి మాత్రం వారు మాట్లాడరని విమర్శించారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు, ఎస్టీయూ రాష్ట్ర నాయకులు ఎస్.ఇలియాస్ బాషా, కె.బాలగంగిరెడ్డి, ఏపీటీఎఫ్ (1938) జిల్లా అధ్యక్షులు ఆర్.అబ్దుల్లా మాట్లాడుతూ ప్రవీణ్ ప్రాష్ ధోరణి వల్ల ప్రజల్లో ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. గత సంవత్సరం మొత్తంలో నాడు-నేడు అని, పాఠశాలల విలీనం అని, ప్రమోషన్లని, వర్క్ అడ్జస్ట్‌మెంట్ అని జూన్ నుంచి ఫిబ్రవరి వరకు గందరగోళ పరిస్థితికి ఉపాధ్యాయులను గురి చేశారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు సాదిక్, రమణ, నజీబ్, సలీం, కిరణ్ పాల్గొన్నారు.

## కలికిరిలో ప్రపంచ మలేరియా దినోత్సవం



**కలికిరి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**

మండలంలో మంగళవారం మేడికుర్తి వైద్యాధికారి చిన్నరెడ్డప్ప ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురవీధుల్లో మలేరియా వ్యాధిపై ప్రజాచైతన్య ర్యాలీ నిర్వహించి మలేరియా వ్యాధిలక్షణాలు, వాటి నివారణ మార్గాల గురించి వైద్యాధికారి చిన్నరెడ్డప్ప అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ హేమలత, ఎంఎల్‌హెచ్‌పీలు గీత, సహిద, ఏఎన్ఎంలు ఉషారాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొదుపు సంఘాలను ప్రోత్సహించేందుకే లోకోస్ యాప్




**కడప, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

పొదుపు సంఘాలను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం ప్రవేశపెట్టి లోకోస్ యాప్‌ను ఎలా వినియోగించుకోవాలి. ఆర్థిక లావాదేవీలు ఎలా నమోదు చేయాలి, నమోదు అనంతరం నివేదికలను ఎలా పరిశీలించాలనే అంశాలపై వైఎస్ఆర్ జిల్లా పరిధిలోని ఒక్కొక్క మండలం నుండి ఇద్దరు విఓఎలు, ఎపియం, సిపిలకు 3 రోజుల పాటు కడప జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజెక్టు డైరెక్టర్, డిఆర్‌డిఎ, వెలుగు సిబ్బంది హజరై పొదుపు సంఘాల లెక్కలు పక్కాగా ఉండాలన్న ఉద్దేశ్యంతో లోకోస్ యాప్ ప్రవేశపెట్టిందని. భవిష్యత్‌లో ఆధార్ ప్రమాణికంగా రుణాలు మంజూరయ్యే అవకాశముందన్నారు. ఇదివరకు వేర్వేరు యాప్‌ల్లో సభ్యుల వివరాలను నమోదు చేయడం ద్వారా వాటిని సేకరించేందుకు కొంత సమయం పట్టేదని, ప్రస్తుతం ఈ యాప్‌తో అటు వంటి సమస్య ఉండదన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి డిపియం (ఐబి), మాస్టర్ ట్రైనర్లు, డిఆర్‌డిఎ వెలుగు సిబ్బంది (మైదుకూరు, జమ్మలమడుగు) జిల్లా సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సెల్ఫీలతో అభివృద్ధిపై ఛాలెంజ్‌లు హాస్యాస్పదం




**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**

అభివృద్ధిపై సెల్ఫీలతో తెదేపా నాయకులు ఛాలెంజ్‌లు విసురుతున్నారు. అదే జగన్ పాలనలో జరిగిన అభివృద్ధితో పోలిస్తే గత బాబు పాలన ఏమాత్రం సరితూగదని కడప నగర డిప్యూటీ మేయర్లు బండి నిత్యానందరెడ్డి, సయ్యద్ ముంతాజ్ బేగం, కార్పొరేటర్ షఫీ, వైకాపా నేత రెడ్డి ప్రసాద్‌లు అన్నారు. మంగళవారం కడప వైకాపా కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ బుగ్గవంకపై రవీంద్రనగర్‌కు వెళ్లే వంతెనపై తెదేపా నాయకుడు శ్రీనివాసులురెడ్డి సెల్ఫీలు దిగి అభివృద్ధిపై సవాలు చేయడం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. వైఎస్ఆర్ హయాంలో బుగ్గవంకపై ఐదు బ్రిడ్జీలు నిర్మించినట్లు గుర్తు చేశారు. తెదేపా పాలనలో రవీంద్రనగర్ బ్రిడ్జీ నిర్మాణం కోసం కార్పొరేషన్ వైకాపా పాలకవర్గంతో పాటు అప్పటి ఎమ్మెల్యే, ఇప్పటి మంత్రి అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబులు రవీంద్రనగర్ బ్రిడ్జీ నిర్మాణం కోసం పాటుపడినట్లు పేర్కొన్నారు. కార్పొరేషన్ నిధులు కూడా వెచ్చించినట్లు చెప్పారు. వైఎస్ఆర్ హయాంలో కడప నగరం అన్ని విధాలా అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. అలాగే జగన్ ప్రభుత్వం వచ్చాక కడప రోడ్ల విస్తరణ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైకాపా కడప నగర అధ్యక్షుడు సుబ్బారెడ్డి, నాయకులు చల్ల రాజశేఖర్, జమాల్‌వలీ, అజ్మతుల్లా, తోట కృష్ణ పాల్గొన్నారు.

## సమీకృత శిక్షణ కార్యక్రమం..



**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**

కడప నగరంలోని రహమతీయ కనెక్వన్షన్ హాలులో మంగళవారం కడప అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు ఆధ్వర్యంలో సమీకృత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి క్లస్టర్, బూత్ రాష్ట్ర బాడీ సభ్యులందరూ హాజరయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐటీడీపీ వైస్ ప్రెసిడెంట్ షేక్ అబీద్, ఆర్‌టీఎస్ ట్రైనర్స్ ఫకృద్దీన్ ఓటర్ వెరిఫికేషన్ హర్ష పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమీర్‌బాబు మాట్లాడుతూ జగన్ చేస్తున్న వ్యతిరేక పాలన గురించి అవినీతి పాలన గురించి జనాల్లోకి తీసుకొని పోవాలని చెప్పి ఈ ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమం ప్రతి ఒక్క క్లస్టర్ ఇన్‌ఛార్జి బూతు ఇన్‌ఛార్జి, డివిజన్ ఇన్‌ఛారిలు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ప్రజల్లోకి వెళ్లి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా కుటుంబ సభ్యులు రాష్ట్ర నాయకులు కడప నగర నాయకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగిందన్నారు.

## 29, 30న అంకాళమ్మ జాతర తిరుణాల మహోత్సవం

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మామిళ్లపల్లె గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అంకాలమ్మ జాతర తిరుణాల మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు, ఆలయ పూజారి కానగల సుబ్బరామయ్య తెలిపారు. ఇందులో భాగంగా 29న ఉదయం 5 గంటలకు దున్నపోతు గ్రామోత్సవం ఉంటుందన్నారు. సాయంత్రం 5 గంట లకు శ్రీపోతురాజు స్వామి వారి గ్రామోత్సవం, 7 గంటలకు అన్నదాన కార్య క్రమం ఉంటుందని తెలిపారు. 30వ తేదీ ఉదయం 3 నుంచి 5 వరకు శ్రీఅంకా లమ్మ తల్లి పూజ ఉంటుందని చెప్పారు. 5 నుంచి 6 గంటల లోపు మసిబోనం, ముద్ద కుంభం, బలిచాట ఉంటుందన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి వృషభరాజములచే బండలాగుడు పోటీలు ఉంటాయన్నారు. కార్యక్రమాలకు కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, సి.కె.దిన్నె జడ్పీటీసీ సభ్యులు పోచమ రెడ్డి నరేన్ రామాంజులరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని చెప్పారు. కావునా భక్తులు అంకాలమ్మ తల్లిని దర్శించుకొని కృపా కటాక్షములు పొందాలని తిరునాళ్లను జయప్రదం చేయాలని కోరారు. బండలాగుడు పోటీలకు 944054322, 9398477137 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## డా.సత్తెనపల్లి బాబుకు తెలంగాణ రత్న పురస్కారం

– హైదరాబాదులో జాతీయ అవార్డుల ప్రదానోత్సవం

– జమ్మలమడుగు వాసికి రావడం పట్ల స్థానికుల హర్షం




**జమ్మలమడుగు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**

ప్రముఖ రచయిత, ప్రభుత్వ ఉపాధ్యాయుడు డాక్టర్ సత్తెనపల్లె బాబు హైదరాబాదులో తెలంగాణ రత్న పురస్కారాన్ని అందుకున్నారు. శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించిన జాతీయ తెలుగు అవార్డుల ప్రదానోత్సవంలో డా.సత్తెనపల్లి బాబుకు ఈ అవార్డును ప్రదానం చేశారు. తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డా.వకుళాభారణం కృష్ణ మోహన్‌రావు చేతుల మీదుగా డా.బాబు సోమవారం హైదరాబాదులో ఈ పురస్కారాన్ని అందుకున్నారు. కాగా వైఎస్ఆర్ జిల్లా జమ్మలమడుగు పట్టణానికి చెందిన డా.బాబు నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం నాయనపల్లిలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. ఆయన రాసిన రచనలకు గుర్తింపుగా శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి జాతీయ పురస్కారం లభించడం పట్ల ఉపాధ్యాయ వర్గం హర్షం వ్యక్తం చేసింది.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

– ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ




**లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా.రఫీఉల్లాఖాన్, డా.సిద్దయ్య, మలేరియా సబ్ యూనిట్ అధికారి వై.ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో దేవలంపల్లి, కోనంపేటలో ర్యాలీ నిర్వహించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి, వైద్యాధికారులు మాట్లాడుతూ మలేరియా జ్వరం ప్లాస్మోడియం పరాన్న జీవికి చెందిన రెండు రకాల క్రిములు వైవాక్స్ (పీవీ), పీఎఫ్ (పాల్సి) మనదేశంలో వస్తున్నాయన్నారు. మలేరియా జ్వరం లక్షణాలు చలి, జ్వరం విపరీతంగా ఉండి జ్వరం, చమటలు, తల నొప్పి, రోజు విడిచి రోజు జ్వరం, ఒళ్లు నొప్పులు ఉన్నట్లయితే వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. మలేరియా నిర్ధారణ అయితే ఉచితంగా మందులు ఇస్తారన్నారు. ఫాల్సి మలేరియా మెదడుకు సోకి చనిపోయే ప్రమాదం ఉందని కావునా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. దోమలు పెరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలన్నారు. దోమతెరలు, కిటికీలకు జాలి వేసుకోవాలని దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు రఫీవుల్లాఖాన్, సిద్దయ్య, మలేరియా సబ్ యూనిట్ అధికారి ప్రసాద్ యాదవ్, ఆరోగ్య అధికారులు దేవదానం, రవీంద్ర, సురేంద్రారెడ్డి, మని, వైద్యసిబ్బంది, సీహెచ్‌ఓలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 28లోగా పసుపు రైతులు నమోదు

**దువ్వూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**

మండలంలో పసుపు సాగు చేసిన రైతులు తమ పంటను అమ్ముకునేందుకు ఈ నెల 28వ తేదీ లోగా తమ పేర్లను రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. ఇంత వరకు మండలంలో 234 మంది రైతులు తమ పసుపు పంటను అమ్ముతామని పేర్లు నమోదు చేసుకున్నారని ఇంకా ఎవరైనా ఉంటే ఆర్‌బీకేల్లో నమోదు చేసుకోవాలన్నారు. పసుపు సాగు చేసే సమయంలో ఈ పంట నమోదు చేసుకున్న రైతులు మాత్రమే ప్రస్తుతం నమోదు చేసుకోవాలని తెలిపారు. త్వరలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పసుపు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసే అవకాశం ఉందని అందువల్ల పసుపు సాగు చేసిన రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

ఏపీజేఏసీ అమరావతి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్ డిమాండ్



**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**

ఏపీలో ప్రభుత్వ విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, రిటైర్డు, కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులలో ఉన్న అసంతృప్తిని ఆవేదనను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం కృషి చేయాలని లేదంటే ఈ ఉద్యమం ఇంతటితో ఆగదని ఏపీజేఏసీ అమరావతి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్, వైస్ చైర్మన్ పురుషోత్తం, ప్రభుత్వ డ్రైవర్స్ సంఘం రాష్ట్ర నాయకులు కొండయ్య, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ నాయకుడు దివాకర్, సర్వశిక్ష అభియాన్ నాయకుడు వెంకటేశ్వర్లు, క్రాఫ్ట్ అండ్ ఆర్ట్స్ నాయకురాలు అనురాధ, ఏఐటీయూసీ నాయకుడు నాగసుబ్బా రెడ్డి, సీఐటీయూ నాయకులు మనోహర్ డిమాండ్ తెలిపారు. ఏపీజేఏసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన మలిదశ ఉద్యమ కార్యాచరణలో భాగంగా మంగళవారం కృష్ణకుమార్ ఆధ్వర్యంలో వారు ధర్నా కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలపై ఏపీజేఏసీ అమరావతి కడప జిల్లా ఛైర్మన్ జీవన్, ప్రధాన కార్యదర్శి కె.కె.కుమార్, కోశాధికారి రొనాల్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించిన డబ్బులు ఎన్నివేల కోట్లు వాడుకున్నారు, ఇంకా ఎన్నివేల కోట్లు చెల్లింపులు చేశారు. ఇంకా ఎంత బకాయిలు ఉన్నారన్న విషయంలపై స్పష్టత ఇవ్వలేదు. మార్చి 24న ఈహెచ్ఎస్ కార్డులు ఉద్యోగులకు, పెన్షనర్లకు ఉపయోగం లేకుండా పోతున్నాయన్నారు. ఈ ఉద్యమం వలన ప్రభుత్వానికి కానీ, ప్రజలకు గాని ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సరే దాని పర్యావసనాలు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ప్రధాన డిమాండ్లు..

ఒకటో తేదీన జీతాలు/పెన్షన్లు చెల్లించాలి, 11వ పీఆర్‌సీ ప్రతిపాదించిన స్కేల్స్ బయట పెట్టాలి, పెండింగ్‌లో ఉన్న 4 డీఏల అరియర్స్ చెల్లించాలి, 11వ పీఆర్‌సీ అరియర్స్ చెల్లించాలి, 12వ పీఆర్‌సీ కమిషనర్ వెంటనే నియమించాలి, పెండింగ్‌లో ఉన్న మూడు కొత్త డీఏలను విడుదల చేయాలి, పెన్షనర్లకు చెల్లించాల్సిన డీఆర్‌లనడు వెంటనే చెల్లించాలి, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలి, కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంచాలి, ఈహెచ్ఎస్ ద్వారా క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ పూర్తి స్థాయిలో అమలు జరపాలి. కొత్త జిల్లా కకేంద్రాలన్నిటిలోనూ 16% హెచ్‌ఆర్‌ఏ ఇవ్వాలి. బుధవారం జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో ఏపీఎస్‌ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బాల వెంకటేష్, సుబ్బయ్య, శ్రీనివాసులు, రెడ్డి కోఆపరేటివ్ డిపార్టుమెంటు నాయకులు నాగముని, శ్రీనివాసులురెడ్డి, బోస్, పంచాయతీ డిపార్టుమెంటు నుంచి తిరుపాలయ్య, కార్మిక సంఘం నాయకులు వేణుగోపాల్, సఉబ్బయ్య, అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి శివరామిరెడ్డి, సుధాకర్, రాష్ట్ర భాషోపాధ్యా సంఘం నాయకులు అంకాల్, కొండయ్య, పల్లా భాస్కర్, కోఆపరేటీవ్ డిపార్ట్‌మెంట్ నాయకులు మురళీ, శ్రీనివాసులురెడ్డి, బోస్‌లు పాల్గొని ప్రసంగించారు. అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని ధర్నాను జయప్రదం చేసినందుకు ఏపీజేఏసీ జిల్లా జనరల్ సెక్రటరీ కృష్ణకుమార్ ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

– ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మయ్య మాదిగ




**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**

ఎమ్మార్పీఎస్ ఉమ్మడి కడప జిల్లా సమావేశం కడప పట్టణంలోని వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్ నందు మంగళవారం నిర్వహించారు. ఆర్.ఎన్.రాజా అధ్యక్షతన ఎస్.రామాంజనేయులు సహకారంతో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మయ్య మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దాదాపు 30 సంవత్సరాలుగా ఎస్సీల వర్గీకరణ కోసం చేస్తున్న పోరాటం నాయకత్వ నిర్ణయాల కారణంగా అందని ద్రాక్షగా మారిందన్నారు. వర్గీకరణ సాధించడానికి ప్రజాస్వామ్య బద్ధంగా ఉద్యమాన్ని నిర్మించి వర్గీకరణ సాధించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. 30 సంవత్సరాలుగా మాదిగలు పురోగమించారా తిరోగమించారంటే ఆర్థికంగానూ సామాజికంగానూ రాజకీయంగానూ వెనకబడ్డారే తప్ప పురోగించలేదని ఆయన అన్నారు. మాదిగ జాతి సమగ్ర అభివృద్ధి జరగాలంటే ఎస్సీ వర్గీకరణ జరగాల్సిందే అని ఆయన ఉద్ఘాటించారు. తదనంతరం కార్యకర్తలను సమావేశపరిచి కడప జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జిగా ఆర్ఎన్.రాజాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ తనకిచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి వర్గీకరణ కోసం కృషి చేస్తానని జాతికి ప్రమాణం చేశారు. కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా కన్వీనర్ ఓబులపతి, పంచ మునెయ్య, ఆంజనేయులు, భాస్కర్, నాగరాజు, నాగేంద్ర, శ్రీనివాసులు, అశోక్‌తో పాటు భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివేకా హత్యపై ఇంకా బురదజల్లే ప్రయత్నమే

– టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**



వివేకానందరెడ్డి హత్య జరిగి నాలుగు సంవత్సరాలు అవుతున్నా ఇంకా తెదేపా మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరులో వెలసిన పోస్టర్లకు తెదేపాకు ఎలాంటి సంబంధం లేదన్నారు. వైసీపీ నాయకులు అయోమయంలో ఏమి చేస్తున్నారో వారికే అర్థం కావడం లేదన్నారు. అవినాష్‌రెడ్డిని అరెస్టు చేస్తున్నారనే భయంతో వైసీపీ డైవర్ట్ పొలిటికల్ డ్రామా ఆడుతున్నారన్నారు. వివేకానందరెడ్డి హత్య కేసు చివరి దశలో ఉందని వైసీపీ నాయకులు పొలిటికల్ డ్రామాలు మానుకోవాల్సిందిగా వారికి హితవు పలికారు.

## అగ్నికి మామిడి చెట్లు దగ్ధం

– రూ.20లక్షలు నష్టం..

**లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**

మండలంలోని మద్దిరేవుల గ్రామ పరిధిలోని శివమల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి అనే రైతుల మామిడి తోట మంగళవారం అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ సందర్భంగా రైతులు శివమల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ దాదాపు మామిడి తోట అంతా కోతకు వచ్చే సమయంలో ఎవరో గుర్తు తెలియని ఆకతాయిలు నిప్పు పెట్టారని దీంతో మంటలు చెలరేగి దాదాపు బాగా కాపుతో ఉన్న 25 చెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో మామిడి కాయలు కోసి మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధమయ్యామని దీంతో ఒక్క సారిగా గుర్తు తెలియని వారు ఇలా చేయడంతో తమకు రూ.20 లక్షల మ ఏరకు నష్టం వాటిల్లిందని బోరున విలపించారు. ప్రభుత్వమే ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## ప్రభుత్వం పథకాల వల్లనే బ్రహ్మరథం

ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

**మైదుకూరు ఏప్రిల్ 25, ప్రభాతవార్త**



వైసీపీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల వల్లనే గ్రామాల్లో ప్రజలు మాకు బ్రహ్మరథం పడుతున్నారని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టి పల్లి రఘురామిరెడ్డి అన్నారు. మైదుకూరు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ముజఫర్ (హాజీ) గృహము నందు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో మేలు జరిగిందని భావిస్తే మీ ఇంటికి జగనన్న స్టిక్కర్ తగిలించండి అని చెపితే స్వయంగా వారే ముందుకు వచ్చి వారింటికి స్టిక్కర్ వేసుకోవడం జరుగుతుందన్నారు. ఒక మైదు కూరు నియోజక వర్గంలో 84 వేల ఇండ్లు ఉండగా అందులో 53 వేల బైచిలుకు ఇండ్లు తిరిగామన్నారు. కొన్ని ఇళ్లకు స్టిక్కర్లు సరైన సమయానికి అందకపోవటం వల్ల అంటించలేదని దాదాపు 80 వేల ఇళ్లకైనా స్టిక్కర్లు వేసే కార్యక్రమం పూర్తి చేస్తామన్నారు. నిన్న మొన్నటి వరకు వాలంటీర్లు మోసగాళ్లు అన్న లోకేష్ నేడు మేము కూడా వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తాం అని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. వాలంటీర్ వ్యవస్థ మీద కోర్టుకెళ్లిన టిడిపి వాళ్లు మేము కూడా వాళ్లను కొనసాగిస్తా మని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. మన రాష్ట్రంలో సచివాలయాల ద్వారా లక్ష 33 వేల ఉద్యోగాలు ఇచ్చామని ప్రతి సచివాలయంలో 12 మందికి తగ్గకుండా ఉద్యోగస్తులు పనిచేస్తున్నారని అన్నారు. నిరుద్యోగ భృతి కింద ప్రతి వాలంటీర్‌కు ఐదు వేల రూపాయలు వారి ఖాతాలో ప్రతినెల జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన పంట కు గిట్టుబాటు ధర కల్పించినప్పుడే రైతుల ముఖాలలో చిరునవ్వు చూడగలమన్న జగన్మోహన్ రెడ్డి కోరిక నెరవేరుతుందని అన్నారు. ఏప్రిల్ వరకు కేసీ కెనాల్‌కు నీరు చంద్రబాబునాయుడు జన్మలో ఒక్కసారైనా ఇచ్చారా అని ఎద్దేవ చేశారు. 14 సంవత్సరములు ముఖ్యమంత్రి ఉన్న చంద్రబాబు మన రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. పసుపు పంటకు గిట్టుబాటు ధర కల్పించిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది వైసిపి ప్రభుత్వం అని అన్నారు. సమావేశంలో మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర, వైస్ చైర్మన్ షరీఫ్, ఏపీ డబ్ల్యూఐసి చైర్మన్ గంగా ధర్ రెడ్డి, చాపాడు ఎంపీపీ లక్ష్మయ్య, బి.మఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి, కాజీపేట ఎంపీపీ అబూబరక్ సిద్దిక్, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెజిసెట్ - 2కె23 రిజిస్ట్రేషన్‌కు చివరి తేది 30 ఏప్రిల్

**కడప ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

ఉమ్మడి కడప, రాయలసీమ జిల్లాల నుండి ఇంజనీరింగ్ రంగంలో చేరబోయే విద్యార్థులకు (కందుల గ్రూప్ ఆఫ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్) కెజిసిఇటి - 2కె23 దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 30 చివరి తేదీ అనీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెజిసిఇటి - 2కె23 దరఖాస్తు ఉచితం అని,ఈ క్రింది కాలేజీ వెబ్సైట్ www.ksrmce.ac.in ద్వారా గానీ, లేక ఈ క్రింది లింక్ ద్వారా గానీ https://bit.ly/KGCET 2కె23 దరఖాస్తు చేసుకోవాలని, ఇంటర్మీడియట్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన రాయలసీమ ప్రాంత పేద విద్యార్థులకు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మే 1,2,3,4 వ తేదీలలో రోజుకు రెండు విడతలలో కళాశాలలోనే ఆన్లైన్ విధానంలో నిర్వహిస్తమన్నారు. ఈ కేజీ సెట్-2కె23 పరీక్షలో టాప్ నాలుగు ర్యాంకులలో, మొదటి రాంక్ సాధించిన విద్యార్థులకు బీ.టెక్ నాలుగు సంవత్సరములు ఉచిత విద్యతో పాటు, ఉచిత వసతినీ కల్పి స్తామనీ, రెండవ రాంక్ సాధించిన (విద్యార్థినికి) కందులగ్రూప్ విద్యా సంస్థల్లో ఉచిత విద్యతో పాటు, వసతీని కల్పిస్తామని, మూడవ, నాల్గవ రాంక్ సాధించిన విద్యార్థి, విద్యార్తినికి ఉచిత వసతిని కల్పిస్తామని తెలిపారు. విద్యార్తిని విద్యార్థు లకు ఏవైనా సందేహాలు, సలహాలు, నివృత్తి చేసుకొనుటకు ఈ క్రింద సూచించిన చరవాని నంబర్లను 9849777831, 9494924614, 7013122231 సంప్రదించవల్సిందిగా కోరడమైనది. కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ పి ప్రేమ్ కుమార్, కన్వీనర్ శ్రీ టి. కిషోర్, డీన్, అడ్మిషన్స్ శ్రీ కె.రామ మోహన్ రెడ్డి, కెజిసిఇటి - 2కె23 కార్యనిర్వాహక సిబ్బంది పాల్గొన్నారు.

## వేళాంగిణికి ఆర్టీసీ స్పెషల్ బస్సు

**మైదుకూరు ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

వేళాంగిణి -నాగపట్నం - నాగూరు మీదుగా మే నెల 5వ తేదీ, 12వ తేదీ ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు నడపనున్నట్లు మైదుకూరు ఆర్టిసి డి.యం.ఎస్.రామకృష్ణ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ బస్సు మైదుకూరులో 5వతేది రాత్రి 7 గంటలకు బయలుదేరి కడప, నాగూరు, నాగపట్నం మీదుగా వెళుతుందన్నారు. మరుసటి రోజు ఉదయం 8 గంటలకు నాగూరు, 10 గంటలకు వేలాంగిణి చేరుకుంటుందని తెలిపారు. తిరిగి ఆదివారం ఉదయం 11గంటలకు వేలాంగిణి నుండి బయలుదేరి సోమవారం తెల్లవారు జామున 4 గంటలకు కడప, 5 గంటలకు మైదుకూరు చేరుతుం దన్నారు. వెళ్లవలసిన వారు ఈ అవకాశమును సద్వినియోగపరుచు కోవలసినదిగా కోరారు. కావున ఏదైనా సమాచారం కొరకు 9959225781ను సంప్రదిం చవలసినదిగా కోరారు.

## విద్యుత్తు మీటర్లకు అక్రమ వసూళ్లు



**ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**

విద్యుత్తు మీటర్లకు పెద్ద మొత్తంలో ప్రొద్దుటూరు అక్రమంగా అధిక మొత్తం వసూలు చేస్తున్నారని విద్యుత్తు అధికారులపై మంగళవారం సీపీఎం కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎవరైనా కొత్త మీటరు కొనాలని దరఖాస్తు చేసుకుంటే దానికి ఒక కిలో వాట్ ప్రకారం డబ్బులు చెల్లించాలి. అయితే ఇక్కడ కొందరు అధికారులు రూ.5వేల నుంచి రూ.10వేలు వరకు పెద్ద మొత్తంలో ప్రజల నుంచి వసూలు చేయడం అన్యాయమన్నారు. కొందరు అధికారులు బినామీ పేర్లతో కాంట్రాక్టరు అవతారం ఎత్తారు. వీరిపై పర్యవేక్షించాల్సిన అధికారులు కూడా పట్టించుకోవడం లేదన్నారు. ఇటువంటి వారిపై చర్యలు తీసుకోకపోవడంతో అడ్డూ అదుపులేకుండా పోతోందన్నారు. పేదలు నివసించే కాలనీల్లో ఏవైనా పోల్స్ మార్చాలంటే డబ్బులు కట్టాలని చెబుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు శేఖర్, శివ పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోండి

**జమ్మలమడుగు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ పరిధిలో గల ప్రజలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ, వార్డు సచివాలయాలలో ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల సమయంలో స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ప్రజలు తమ అన్ని రకాల సమస్యలపై అర్జీలు స్వీకరించడం జరుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జమ్మలమడుగు ఎవెన్యూ డివిజనల్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## నూతన తహసీల్దారుగా ఈశ్వరయ్య

బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :



బ్రహ్మంగారిమఠం మండల నూతన తహసీల్దారుగా ఈశ్వరయ్య మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో అట్లూరు, కడప అర్బన్, వీరపునాయునిపల్లె మండలాలలో తహసీల్దారుగా పనిచేశారు. ఈయన ప్రస్తుతం పులివెందుల ఆర్డీవో కార్యాలయంలో ఏవోగా పనిచేస్తూ బ్రహ్మంగారిమఠం మండల తహసీల్దారుగా నియమితులయ్యారు. అనంతరం బాధ్యతలు చేపట్టిన తహసీల్దారు ఈశ్వరయ్య మాట్లాడుతూ మండలంలోని ప్రజల సమస్యలు, భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రెవిన్యూ సిబ్బందితో తహసీల్దారు ఈశ్వరయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు కిషోర్ కుమార్ రెడ్డి ఉన్నారు.

## వైకాపా పాలనలో అనారోగ్యశ్రీగా మారిన ఆరోగ్యశ్రీ

వేంపల్లె, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఆరోగ్య శ్రీ పథకం అనారోగ్యశ్రీ పథకంగా మారిందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. పేదలకు కూడా ఉచితంగా కార్పొరేట్ స్థాయి మెరుగైన వైద్యసేవలు అందించాలన్న ఉన్నత లక్ష్యంతో 2007లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించిందన్నారు. జగన్ పాలనలో ఆ లక్ష్యం నెరవేరలేదన్నారు. గత 8నెలలుగా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు ఉన్న రూ.1200కోట్లు బిల్లులు చెల్లించలేదన్నారు. ఇప్పటికే కొన్ని ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్యసేవలు అందించడం లేదన్నారు. రాష్ట్రంలో ఫ్యామిలీడాక్టర్ కాన్సెప్ట్ ఒక ప్రహసనం అన్నారు. రోగులు వైద్యం కోసం ఆసుపత్రికి వస్తే వైద్యులు లేరన్నారు. కానీ రోగుల ఇంటికే వెళ్లి వైద్యచికిత్సలు చేస్తారని ప్రభుత్వం చెబుతోందన్నారు. పెండింగ్‌లో ఉన్న ఆరోగ్యశ్రీ బిల్లులను వెంటనే చెల్లించాలని, ఆరోగ్య రంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచి ఖర్చు చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది, వైద్య పరికరాలు, మందులు కొరత లేకుండా చూడాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రమాదవశాత్తు చిన్నారి మృతి

గాలివీడు, ఏప్రిల్ 25ప్రభాతవార్త:

మండల పరిధి గరుగుపల్లి గ్రామం పూజలవాండ్లపల్లెకు చెందిన చిన్నారి జానవి (8) బావిలో పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు ఇరగంరెడ్డి మమత దంపతుల ప్రథమ కుమార్తె జానవి తల్లిదండ్రుల వెంట వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి అక్కడ ఆడుకుంటూ కాలుజారి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందింది. కొద్దిసేపటి తరువాత తల్లిదండ్రులు చిన్నారికోసం చుట్టుప్రక్కల అన్వేషించగా ఫలితం లేకపోవడంతో గజ ఈతగాళ్లతో భావిలో గాలించి చివరికి చిన్నారిని వెలికి తీశారు. సమాచారం అందుకున్న ఎస్ఐ వెంకట శివకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదానం

రామాపురం, ఏప్రిల్ 25ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో పాపిరెడ్డిగారిపల్లి వాస్తవ్యులు దండూరి లక్ష్మీదేవి, దండూరి సహదేవరెడ్డి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా సహదేవరెడ్డి ఆర్థిక సౌజన్యంతో రామాపురం మండలం బండపల్లె ప్రేమాలయం వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదానం చేయడం జరిగిందని లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలకు డబ్బులు హీదా చేయకుండా తమవంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్య క్రమాలు చేయాలని కోరారు. పెళ్లిరోజు వేడుకలు జరుపుకుంటున్న దం దూరి లక్ష్మీదేవి, దండూరి సహదేవరెడ్డి దంపతులు ఇలాంటి పెళ్లి రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు అంజలి, సీతాన్స్ రెడ్డి, బసిరెడ్డి, గురుశంకర్‌రెడ్డి, వృద్ధాశ్రమం మేనేజర్ సుబ్బ య్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా దినోత్సవం సందర్బంగా ర్యాలీ

ఒంటిమిట్ట ఏప్రిల్ 25 ప్రభాతవార్త:



ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఒంటిమిట్టలో ర్యాలీ నిర్వహించారు. మండల వైద్యాదికారి హిమశ్వేతా ఆద్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమలు కుట్టకుండా జాగ్రతలు తీసుకోవాలన్నరు. మురికి నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య సిబ్బంది, సూపర్‌వైజర్ మహబూబ్‌బాషా, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## తప్పిపోయిన అమ్మాయిని పట్టుకొన్న పోలీసులు

నందలూరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



నందలూరు మండలంలోని నందలూరు గ్రామ పంచాయతి పరిధిలోని దిగువ వీధికి చెందిన పత్తూరి పావని అనే 19 సంవత్సరాల అమ్మాయి మార్చినెల 12న కనపడుటలేదని వారి నానమ్మ లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదును సిఆర్ నంబరు 48/2023గా కేసు నమోదు చేయడం జరిగింది. పావని వాడే ఫోన్ నెంబరు ఆధారంగా ట్రేస్ చేసిన నందలూరు ఎఎస్ఐ సుబ్బరాయుడు, సిబ్బంది ఆమె తెనాలిలోని మోతుకూరులో ఉన్నట్లు అంచనాతో అక్కడికి వెళ్లి ఆమెను మంగళవారం నందలూరు పోలీసుస్టేషన్‌కు తీసుకుని రావడం జరిగిందని ఎఎస్ఐ సుబ్బరాయుడు తెలిపారు. అమ్మాయి మేజర్ కావడంతో తన ఇష్టంతోనే పెళ్లి చేసుకున్నానని తెలపడంతో స్థానిక తహశిల్దారు ముందు హాజరుపరిచి వారి కుటుంబ సభ్యులకు పావనిని అప్పజెప్పడం జరిగిందని ఆయన తెలిపారు.

## ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రామ్ సద్వినియోగం చేసుకోవాలి

డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి

నందలూరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



పొత్తపి ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రాంలో భాగంగా మండలంలోని మారుమూల ప్రాంతమైన పొత్తపి సచివాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో 52 మంది రోగులకు, గర్భిణీలకు, రక్తహీనత, వివిధ జబ్బులకు వైద్యపరీక్షలు, మాత్రలు పంపిణీ, ఆరోగ్య సలహాలు, అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వైద్యుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి హాజీరా, ఎఎన్ఎం శైలజ, సుబ్బయ్య, ఆశాలు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబిఏ విద్యార్థుల ప్రభంజనం

రాయచోటి, ఏప్రిల్ 25ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల ప్రథమ సంవత్సరం, ప్రథమ సెమిస్టర్ ఎంబిఏ విద్యార్థిని విద్యార్థులు యూనివర్శిటీ విడుదల చేసిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి యూనివర్శిటీ స్థాయిలో అత్యధిక ఉత్తీర్ణత సాధించారని శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ జి. ముబీనా 82 శాతంతో మొదటి ర్యాంకు, ఎస్. నజాఫ 81.5 శాతంతో రెండవ ర్యాంకు, కె. రుచిత 87 శాతంతో మూడవ ర్యాంకు సాధించి యూనివర్శిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలియజేశారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులను, ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ, ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, ఎంబిఏ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

## బాధ్యతాయుతంగా చిన్నారులకు సేవ చేయండి

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని అంగన్వాడి వర్కర్‌లుగా బాధ్యతలు తీసుకుంటున్న వారు బాధ్యతాయుతంగా అంగన్వాడి చిన్నారులకు చక్కటి సేవలను అందించాలని రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నందు నూతనంగా అంగన్వాడి వర్కర్‌లుగా ఎన్నికైనవారికి నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చిన్నారుల కోసం ఎన్నో పౌష్ఠికాహారాన్ని ఏర్పాటు చేసి చిన్నారుల బంగారు భవిష్యత్తుకు చక్కటి పోషకాలను అందిస్తున్నదని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందజేస్తున్న ఈ పథకాలను అందరికి ఆమోదయోగ్యంగా ఉండేవిధంగా పనిచేసి మంచిపేరు తెచ్చుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, మార్కెట్‌కమిటి ఛైర్మన్ సుబ్బరామరాజు, ఇఒపిఆర్‌డి నాగార్జునతో సిడిపిఒ, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యం రాజు, సుధాకర్‌రాజు, వై.రాజా, రమణారెడ్డి, మల్లు క్రిష్ణారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, జంబు రఘు, దార్ల చంద్రశేఖర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టిఎస్‌వో ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

రాయచోటి, ఏప్రిల్ 25ప్రభాతవార్త:



స్థానిక శ్రీ చైతన్యస్కూల్ విద్యార్థులు ఐఎన్‌టి ఎస్‌వో ఫలితాల్లో అనూహ్య ఫలితాలు సాధించి వివిధ విభాగాల్లో ప్రైజ్‌ల మోత మ్రోగించారని కడప డివిజన్ ఎజిఎం డి. రమణయ్య తెలియజేశారు. 25 మార్చి 2023న 3 నుండి 10వ తరగతి విద్యార్థులకు జరిగిన పరీక్షా ఫలితాల్లో కడప డివిజన్ రాయచోటి విద్యార్థులు తిరుగులేని విజయాలను సాధించి ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, మెడల్స్‌తో పాటు వివిధ రకాల ప్రైజ్‌లు సాధించిన విజేతలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ఆర్ఐసి మహబూబ్ బాసా పిల్లల తల్లిదండ్రులతో కలిసి విజేతలకు మెడల్స్‌తో పాటు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయం సాధించడానికి శ్రీ చైతన్య విద్యాసంస్థలు రూపొందించిన వివిధ అకాడమిక్ ప్రోగ్రామ్స్ మైక్రో లెవెల్ టీచింగ్‌తో పాటు అంకితభావంతో పనిచేసే అధ్యాపకులు ముఖ్యకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. సుబ్బోజి, వైస్ ప్రిన్సిపాల్ కెజ జీవానందం, ఎవో వెంకట్రాజు, డీన్ నాగనరేంద్ర, సి. బ్యాచ్ ఇన్‌ఛార్జ్ రెడ్డివరప్రసాద్, ప్రైమరీ ఇన్‌ఛార్జ్ ప్రసన్నతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పుల్లంపేటలో మలేరియా దినోత్సవం

పుల్లంపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



పుల్లంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం ర్యాలీ కార్యక్రమాన్ని డిప్యూటి డిఎంహెచ్ఒ డాక్టర్ శేఖర్, డాక్టర్ మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి నిర్వహించారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా డీమ్ మలేరియాను ఓడించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. మలేరియా రహిత సమాజమే మన లక్ష్యం, దోమ కుట్టకుండా చేయాలంటే ప్రతి ఇల్లు తిరిగి లార్వా సర్వే నిర్వహించాలని ఈ సందర్భంగా డాక్టర్ శేఖర్ సిబ్బందిని ఆదేశించడం జరిగింది. డాక్టర్ మనోజ్ మాట్లాడుతూ మండలంలో ఈ సంవత్సరంలో ఒక్క మలేరియా కేసు కూడా రాలేదని పేర్కొన్నారు. ప్రతి ఎఎన్ఎం ఫీవర్ సర్వే చేసి రక్తపూతలు సేకరించి ప్రతి బుధవారం, శనివారం పిహెచ్‌సిలో ల్యాబ్‌కు పంపాలని ఎఎన్ఎంలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ రాజా, ఆరోగ్య విస్తరణ అధికారి ఎస్ఎస్ దాస్, ఎస్ఇఒ సుబ్రమణ్యం, సూపర్‌వైజర్‌లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలు

చెక్కభజనలతో అరలించిన భక్తులు

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలో శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త బండాత్మకూరు సుదర్శన్‌శర్మ ఆధ్వర్యంలో ఆదిశంకరాచార్యుల జయంతి ఉత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేంకటేశ్వరస్వామి ఆలయంలో మూలవిరాట్‌గా వెలసిన ఆదిశంకరాచార్యుల విగ్రహం వద్ద ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐ ఎస్.విశ్వనాథ్‌రెడ్డి, అదురుకొండ నరసింహులు, వెంకటరెడ్డి, బ్రాహ్మణ సంఘ నాయకులు, బాలా మణెమ్మ, సుబ్బారావు, అనీల్‌శర్మ, శ్రీకాళహస్తిశర్మ తదితరులు పాల్గొని ఆదిశంకరాచార్యులకు పాలాభిషేకాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం రైల్వేకోడూరు సిఐ విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఆదిగురువు ఆదిశంకరాచార్యులు స్మరించడం పూర్వజన్మ సుకృతమని, ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న సుదర్శన్‌శర్మ అభినందనీయులని సిఐ విశ్వనాథ్‌రెడ్డి శర్మను అభినందించారు.

## ఎస్ఎస్‌సి మూల్యాంకన కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

రాయచోటి, ఏపిల్ 25, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లాలోని సాయి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న పదవ తరగతి స్పాట్ వాల్యూయేషన్ కేంద్రాన్ని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ యం.వి రామచంద్రారెడ్డి మంగళవారం ఉదయం సందర్శించారు. జిల్లా విద్యాశాఖాధికారి పురుషోత్తం, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆయనను దుశ్శాలువలతో, పూల బొకేలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్సీ పదో తరగతి పరీక్ష జవాబు పత్రాలను మూల్యాంకనం చేసేందుకు వచ్చే సిబ్బందికి వేసవి కారణంగా అసౌకర్యం కలగకుండా తీసుకున్న చర్యలను, వసతులను పర్యవేక్షించారు. ప్రతి గదికి ఫ్యాన్లు, లైట్లు ఉండేలా చూడాలన్నారు. త్రాగునీరును అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి ఇక్కట్లు లేకుండా స్పాట్ కొనసాగేందుకు సిబ్బందికి దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉపాధ్యాయులు స్పాట్ వేల్యూషన్ రెమ్యునరేషన్ పెంచినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ యం.వి రామచంద్ర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘనేతలు తమ సమస్యలకు సంబంధించి వినతి పత్రాలు అందించారు. యం. వి. రామచంద్రరెడ్డి మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. త్వరలోనే ఉపాధ్యాయులు ట్రాన్స్ఫర్లు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ కొండూరు శ్రీనివాసరాజు, జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రెటరీ మడితాటి నరసింహారెడ్డి, డిసిఇబి సెక్రెటరీ నాగమునిరెడ్డి, వివిధ సంఘాల ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆంజనేయ స్వామికి విశేష పూజలు

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :



పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ అర్చకులు వీరేశాచార్యులు మంత్రోచ్చరణల మధ్య ఆంజనేయ స్వామికి తెల్లవారుజామునే పంచామృతాభిషేకం, సింధూరం అర్చన, ఆకు పూజతో పాటు పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక ఉభయదాతలుగా పబ్బతి సత్యనారాయణ, సతీమణి శ్రీదేవి, పోతిరెడ్డి నాగిరెడ్డి, సతీమణి రేణుక, మున్నెల్లి గోపాల్ కృష్ణ, సతీమణి సునీత కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకట రమణ, మేనేజర్ మాడపూరు రమణ స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది.

## ఆరోగ్యం పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

– దివ్య హాస్పిటల్ డా॥ క్రాంతి కుమార్

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :



బద్వేలు ప్రాంతంలో రోజు రోజుకూ అధికంగా ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో వయసు పైబడిన వారు చాలా మంది వడదెబ్బకు గురవుతున్నారని, కొద్ది రోజుల పాటు వేసవి కాలంలో ప్రజలు అనవసరంగా బయట తిరగకుండా అత్యవసరమైతేనే బయటికి వెళ్ళాలని, అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని దివ్య హాస్పిటల్ డా॥ క్రాంతి కుమార్ అన్నారు. మంగళవారం మైదుకూరు రోడ్‌లోని మంచినీటి చలివేంద్రం వద్ద సాయి ప్రాపర్టీస్ అండ్ ప్రాజెక్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ కొట్టాలపల్లె రామకృష్ణ సహకారంతో 500 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని డా॥ క్రాంతి కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా రామకృష్ణకు శాలువా కప్పి అభినందించారు. అనంతరం డా॥ క్రాంతి కుమార్ మాట్లాడుతూ రోజు రోజుకూ అధికంగా ఎండల తీవ్రత ఉన్నందున జిల్లాలో ఎక్కడా లేని విధంగా బద్వేలు పట్టణంలో మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడమే కాకుండా, మధ్యాహ్నా సమయంలో ప్రజల దాహార్తి తీర్చే విధంగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషకరం అన్నారు. పలువురు దాతలు ముందుకొచ్చి చలివేంద్రం, మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టడం సంతోషకరం అన్నారు. వేసవి కాలంలో ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మండుటెండలో తిరగడం వలన వడదెబ్బకు గురై విరేచనాలు, జ్వరం లాంటి అనారోగ్యానికి గురవుతారని, ప్రజలందరూ వేసవిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో దివ్య హాస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ రంగ, ఎల్ఐసి డిఓ వెంకట మస్తాన్, వాసవీ క్లబ్ సెక్రటరి పెసల సుధాకర్, ఉరిమి నాగేంద్ర, తులసి వెంకట సుబ్బయ్య, నేలపాటి వెంకట సుబ్బయ్య (బాబు), జాకీర్, పవన్ కుమార్, భాస్కర్ రెడ్డి, వాలంటీరు పేరూరు నాగ పణీంద్ర కుమార్ పాల్గొన్నారు.

## రైతుల సౌలభ్యం కోసమే రైతుభరోసా కేంద్రాలు

చిట్వేలి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



రైతుల సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయాధికారిని ఉమామహేశ్వరమ్మ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం రైల్వేకోడూరు నియోజకవర్గ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారి కవితాతో కలిసి చిట్వేలి వ్యవసాయశాఖ కార్యాలయం, మండల పరిధిలోని పలు ఆర్‌బికె సెంటర్లను పరిశీలించారు. గ్రామస్థాయి వ్యవసాయ సిబ్బంది సదరు గ్రామ సచివాలయ పరిధిలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి రైతులకు కావాల్సిన పలురకాల సేవలను సత్వరమే అందించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రీకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

రాయచోటి, ఏప్రిల్ 25ప్రభాతవార్త:



ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను వారి హక్కులను పరిష్కరించాలని రాష్ట్ర ఎపిజెఏసి అమరావతి ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టర్ కార్యాలయం వద్ద ఎపిజెఏసి అమరావతి ఉద్యోగుల సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఉద్యమ నేత నరసింహకుమార్, సెక్రటరీ మల్లికార్జున ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి సిఐటియు, ఏఐటియు, అంగన్వాడీ సంఘం నాయకులు, కార్మికులు మద్దతు తెలియజేసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ, ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ ఇతర ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించాలని ఎపిజెఏసి అమరావతి ఉద్యోగుల సంఘం తరపున రాష్ట్ర వ్యాప్తంగా పలురకాలుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడం చాలా దారుణమన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తున్నప్పటికీ ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు రెగ్యులర్‌గా క్రమబద్ధికరించి ఇచ్చిన హామీ అంశంపై ఎటువంటి చలనం లేకుండా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ల శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్, ఎఐటియుసి జిల్లా నాయకులు దేవేంద్ర, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ.595.15 కోట్ల లాభాన్ని ఆర్జించిన ఏపీజీబీ

– ఛైర్మన్ రాకేష్ కశ్యప్..

కడప కార్పొరేషన్, ఏపిల్ 25, ప్రభాతవార్త:




2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.41656 కోట్ల వ్యాపారం చేసి రూ.595.15 కోట్ల నికర లాభాన్ని ఆర్జించినట్లు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ (ఏపీజీబీ) ఛైర్మన్ రాకేష్ కశ్యప్ వెల్లడించారు. గత ఆర్థిక సంవత్సరం కన్నా సుమారు రూ.2398.42 కోట్ల అదనపు వ్యాపారం గడించి 6.11% వృద్ధిరేటు సాధించినట్లు తెలిపారు. మంగళవారం కడప ఏపీజీబీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఖాతాదారులకు సంతృప్తికర సేవలు అందిస్తున్నామన్నారు. 552 శాఖలు, 8 ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నట్లు పేర్కొన్నారు. 996 వ్యాపార ప్రతినిధుల ద్వారా బ్యాంకు సేవ పరిధిలోని గ్రామాలన్నిటిలో ఖాతాదారుల ఇంటి వద్దకే బ్యాంకు సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. 2023 మార్చి నాటికి 19791.77 కోట్ల డిపాజిట్లు సేకరించినట్లు ఎప్పారు. రూ.21863.60 కోట్ల రుణాలు అందించినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ఇచ్చిన రుణాల స్థాయి 19923 కోట్లు చేరగా ఇది మొత్తం రణాలతో 77.29% కలిగి ఉండడం బ్యాంకు గర్వకారణమన్నారు. ఈ ఏడాది మార్చి నాటికి 702644 మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు అందించాము. రూ.8551.45 కోట్ల రుణ సాయం అందించామన్నారు. ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన కింద 994276 సేవింగ్స్ ఖాతాల ద్వారా సేకరించినట్లు తెలిపారు. గ్రామీణ బ్యాంకులలో దేశంలోనే మొదటగా ఏపీజీబీ ఐఎఫ్ఎస్‌సీ కోడ్‌ను సాధించడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు ఎం.జగదీశ్వరరావు, కె.విజయభాస్కర్, పీఆర్ పడగెటివార్, ఆర్.గిరి, ప్రధాన కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మలేరియా దినోత్సవంపై ర్యాలీ

వేంపల్లె, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :



ప్రపంచ మలేరియా దినోత్సవం సంద్బంగా మంగళవారం తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శ్రీరామ్‌నగర్‌లో డాక్టర్ స్వాతిసాయి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో డాక్టర్ మాట్లాడుతూ ప్రజలందరు జాగ్రత్తలు పాటించి మలేరియా నుండి రక్షణ పొందాలని తెలిపారు. చలి, వణుకుతో కూడిన జ్వరం వచ్చినప్పుడు సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్తపరీక్ష చేయించుకోవాలన్నారు. వార్డు మెంబరు హరిప్రసాద్ మాట్లాడుతూ ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమతెరలు వాడి రక్షణ పొందాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నిజాముద్దిన్, సీహెచ్‌వో వెంకటరత్నం, హెల్త్‌కేర్ షపివున్నీసాబేగం, సూపర్‌వైజరు వెంకటలక్ష్మి, సీహెచ్‌వోలు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## కారును ఢీకొన్న మరోకారు – వ్యక్తికి గాయాలు

చిన్నమండెం, ఏప్రిల్ 25ప్రభాతవార్త:

మండలంలోని కేశాపురం చెక్‌పోస్ట్ వద్ద ఆదివారం ఉదయం నేరెళ్ళ వంక గ్రామంకు చెందిన బెల్లంరెడ్డి మోహన్‌రెడ్డి అను అతను తనకారును రోడ్డుపక్క ఆపి అందులోనే ఉండగా అదే సమయంలో మదనపల్లె వైపు నుండి వచ్చిన ఎపి35 ఎన్ 5677 నెంబర్ గల ఇన్నోవా కారు వెనుక వైపు నుంచి ఢీకొంది. ఈ సంఘటనలో మోహన్‌రెడ్డికి ఎడమ చెయ్యి భుజం, మెడపై గాయాలయ్యాయి. ఈ మేరకు మోహన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.

## మలేరియా నిర్మూలన బాధ్యత మన నుండే మొదలవ్వాలి

– మలేరియా నివారణ పోస్టర్‌ను విడుదల చేసిన కలెక్టర్

రాయచోటి, ఏప్రిల్ 25ప్రభాతవార్త:




మలేరియా వ్యాధి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండేలా, డ్రైనేజి నీరు నిలువ లేకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఈనెల 25న ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని మలేరియా పోస్టర్‌ను కలెక్టర్ గిరీషా పిఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మలేరియా వ్యాధి నిర్మూలన కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. మలేరియా వ్యాధి నివారణ ప్రతి ఇంటి నుండి మొదలవ్వాలని, మలేరియా వ్యాధి ప్రబలకుండా దోమల పెరుగుదలను అరికట్టాలన్నారు. ఇంటి పరిసరాల్లోని మురికి కాలువలో చెత్తాచెదారం వేయూడదని, మరికి నీరు ఎప్పుడూ పారేటట్లు చూడాలని, ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. మురికినీటి నిల్వలో వారానికి ఒకసారి కిరోసిన్ ఆయిల్ లేదా వాడిన ఇంజన్ ఆయిల్‌ను చల్లిదోమల పుట్టుకను నివారించాలన్నారు. దోమల ద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధులు రాకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి బి. వేణుగోపాల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గట్టుమీదపల్లెలో ఘనంగా శ్రీరాములవారి ఉత్సవం

చిట్వేలి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



చిట్వేలి మండలం తిమ్మాయపాళెం పంచాయతి గట్టుమీదపల్లె గ్రామంలో శ్రీరాములవారి ఉత్సవం అత్యంత వైభవంగా జరిగినట్లు గ్రామస్థులు తెలియజేశారు. ఉదయం నుండి శ్రీరాములవారికి పూజలు నిర్వహించి మధ్యాహ్నం భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామస్థులంతా ఏకతాటిపై వచ్చి స్వామివారి ఊరేగింపు నిర్వహించడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. సాయంత్రం 4 గంటల నుండి స్వామివారికి వేదపండితుల మంత్రోచ్చరణ మధ్య మేళతాళాలతో గ్రామమంతా ఊరేగించారు. ప్రతి ఇంటినుండి కాయ కర్పూరం, ప్రసాదాన్ని స్వీకరించి తిరిగి ఆ ప్రసాదాన్ని కులమతాలకతీతంగా అందరికి పంచుకోవడం ఆ గ్రామంలో జరుగుతున్న ఆనవాయితి అని చెప్పవచ్చు. కార్యక్రమంలో తుపాకుల సుబ్బరాయుడు, తిమ్మాయపాళెం సర్పంచ్ తుపాకుల బాలనరసింహులు, తుపాకుల పెంచలయ్య, ఏనుబోయిన గణపతి, తుపాకుల ఆదినారాయణ, తుపాకుల శ్రీను, తుపాకుల పెంచలయ్య, తుపాకుల నరసింహులు, కోనేటి నరసింహులు, నార్గట్ల గంగయ్య, చెన్నూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాజుకుంటలో ఘనంగా గంగమ్మజాతర సంబరాలు

చిట్వేలి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



చిట్వేలి మండల పరిధిలోని రాజుకుంట గ్రామంలో ఏప్రిల్ 27వ తేదీ గురువారం జరగనున్న గంగమ్మ జాతర ఏర్పాట్లు అంబరాన్నంటాయి. గ్రామమంతా విద్యుత్తు దీపాలంకరణలో దేదీప్యమానంగా విరాజిల్లుతోంది. దేశ, విదేశాల్లో ఉద్యోగ జీవనోపాది పొందుతున్న వందలాది మంది గ్రామ ప్రజలు స్వగ్రామానికి చేరుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి బంధుమిత్రుల సంతోషాల వెల్లువ ప్రతి ఇంటిలోను కనిపిస్తుంది. బుధవారం ఉదయం బుధవారం రాత్రి వరకు జరిగే జాతర మహోత్సవ ఘట్టాన్ని భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించినట్లు గ్రామ ప్రజలు తెలిపారు. గట్టపుకుండ, అమ్మవారి కొలువుదీరడం, దున్నపోతుల బలి, పందారపు బండ్ల నిర్వహణ, ఆసాదులచే కథా పారాయణం కార్యక్రమాలు ఈ జాతరలో విశేషతను సంతరించుకోనున్నాయి.